## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:04 | సంచిక:199 | శుక్రవారం ఫిబ్రవరి 13, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


## హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి

దేశ రాజధాని న్యూఢిల్లీలో తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. ఇప్పటికే పలువురు కేంద్ర మంత్రులను సీఎం రేవంత్ రెడ్డి కలిశారు. కేంద్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషితో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి దృష్టికి వారు తీసుకెళ్లారు. వానాకాలం పంటకు (2025 – 26 సీజన్) సంబంధించి తెలంగాణ రాష్ట్రం అదనంగా సేకరించిన 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఎఫ్‌సీఐ తీసుకోవాలని కేంద్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషికి తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డితో కలిసి సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. అలాగే యాసంగి ధాన్యం సేకరణ గడువు రెండు నెలలు పొడిగించాలని ఆయన్ని వారు కోరారు. ఇక బాయిల్డ్ రైస్‌లో అయిదు శాతం నూకకు అనుమతించండాలని విజ్ఞప్తి చేశారు. 2లో



- అదనంగా 18 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనండి
- బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయండి
- కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి సీఎం రేవంత్ వినతి

## 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!



త్రివిధ దళాల పోరాట సామర్థ్యాన్ని పెంచే దిశగా కేంద్ర రక్షణశాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు వణుకు పుట్టించిన రఫేల్ యుద్ధ విమానాల కొనుగోలు ప్రతిపాదనకు కేంద్రం ఓకే చెప్పింది. రూ.3.60 లక్షల కోట్ల వ్యయంతో ఫ్రాన్స్‌తో అతిపెద్ద రక్షణ ఒప్పందానికి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. 114 రఫేల్ యుద్ధవిమానాలను కొనుగోలు చేసేందుకు రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని డిఫెన్స్ కౌన్సిల్ ఆమోదించిందని రక్షణ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ఈ నెల 18న భారత పర్యటనకు రానున్నారు. ఈ నేపథ్యంలోనే ఈ కొనుగోలుకు రక్షణశాఖ నుంచి ఆమోదం లభించించడం గమనార్హం. 2లో..

## ముఖ్యమంత్రిని కలిసిన సినీ నిర్మాత బండ్ల గణేష్

- చంద్రబాబు సీఎం కావాలని తిరుమలకు పాదయాత్ర
- సంకల్ప యాత్ర పేరుతో 535 కిలోమీటర్ల నడక
- మొక్కు చెల్లించుకుని శ్రీవారి ప్రసాదం అందజేత
- పాదయాత్ర సాగిన తీరు అడిగి తెలుసుకున్న సీఎం
- బండ్ల గణేష్‌ను ఆత్మీయంగా ఆలింగనం చేసుకున్న చంద్రబాబు




**అమరావతి, ఫిబ్రవరి 12**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును అసెంబ్లీలోని ఆయన ఛాంబర్‌లో సినీ నిర్మాత బండ్ల గణేష్ గురువారం కలిశారు. గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపిన తరుణంలో, ఆయన విడుదలయ్యి మళ్ళీ ముఖ్యమంత్రి అయితే తిరుమలకు పాదయాత్రగా వస్తానని బండ్ల గణేష్ మొక్కుకున్నారు. 2024 ఎన్నికల్లో కూటమి విజయం సాధించి చంద్రబాబు నాలుగోసారి ముఖ్యమంత్రి కావడంతో బండ్ల గణేష్ తన మొక్కును తీర్చుకున్నారు.
సంకల్ప యాత్ర పేరుతో షాద్‌నగర్‌లోని తన నివాసం నుంచి జనవరి 19న పాదయాత్ర ప్రారంభించి, ఈ నెల 10వ తేదీన తిరుమలకు చేరుకున్నారు. 23 రోజుల పాటు సుమారు 535 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగింది. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్న అనంతరం అమరావతికి వచ్చిన బండ్ల గణేష్, స్వామివారి ప్రసాదాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు బండ్ల గణేష్‌ను ఆత్మీయంగా పలకరించి ఆలింగనం చేసుకున్నారు. దారి పొడవునా పార్టీ కార్యకర్తలు తనకు అండగా నిలిచారని, వారి ప్రోత్సాహంతోనే ఉత్సాహంగా పాదయాత్ర పూర్తి చేశానని బండ్ల గణేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. 2లో..

## మనుబోలులో వైఎస్ షర్మిలా రెడ్డి మన్రేగా పరిరక్షణ యాత్ర

- వైఎస్సార్ పథకాలు అద్భుతం
- బిజెపి కుట్రతో ఉపాధి హామీ నిర్వీర్యం
- కొత్త చట్టం రాష్ట్రానికి భారం
- టీడీపీ, వైసీపీ పార్టీలు మోదీకి బానిసలు
- కాంగ్రెస్ పాలనతోనే సువర్ణ అధ్యాయం



2లో..

## ఏపీ బ్రాండ్‌ను నిలబెడుతున్న కూటమి ప్రభుత్వం



- సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన
- సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు మేలు
- మహిళా సాధికారతకు పెద్దపీట
- మెగా డీఎస్సీ ద్వారా ఉద్యోగాల భర్తీ
- పల్లె పండుగతో గ్రామాల్లో అభివృద్ధి

**అమరావతి, ఫిబ్రవరి 12**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తోందని కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి తెలిపారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ఆమె మాట్లాడుతూ, గత పాలనలో దెబ్బతిన్న రాష్ట్ర బ్రాండ్‌ను మళ్లీ నిలబెట్టేందుకు సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలన అనే మూడు ఆయుధాలతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర విజన్ 2047 ద్వారా తలసరి ఆదాయం పెంచడమే లక్ష్యంగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం 20 నెలల కాలంలోనే సూపర్ సిక్స్ హామీలను 90 శాతం అమలు చేసిందని వివరించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామన్నారు. 2లో..

## డిప్యూటీ సీఎం పవన్‌తో ఎమ్మెల్యే బాలకృష్ణ భేటీ



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ తో హిందూపురం ఎమ్మెల్యే, సినీనటుడు బాలకృష్ణ భేటీ అయ్యారు. అసెంబ్లీలోని పవన్ ఛాంబర్‌లో ఆయన్ను కలిశారు. హిందూపురం నియోజకవర్గ సమస్యలపై ఆయనతో చర్చించారు. పవన్ కల్యాణ్‌ను ఆయన సోదరుడు, ఎమ్మెల్సీ నాగబాబు కూడా కలిశారు. గిద్దలూరు నియోజకవర్గ సమస్యలపై పవన్‌కు ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి వినతిపత్రం అందజేశారు.




## ఎన్ని కార్పొరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

**శేరిలింగంపల్లి నేతలతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్**

హైదరాబాద్ కార్పొరేషన్‌ను ఎన్ని కార్పొరేషన్లు చేసినా ఎగిరేది మాత్రం ఖచ్చితంగా గులాబీ జెండానేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గానికి చెందిన యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి తన అనుచరులతో కలిసి గురువారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలోకేటీఆర్ వారికి గులాబీ కండువా కప్పి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. ఎమ్మెల్యేలు పోయినా.. పార్టీ వెన్నెముక కార్యకర్తలేనన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పార్టీని వీడినా, 2లో..



## లిక్కర్ స్కామ్ క్షమించరాని నేరం

- రూ.3500 కోట్ల భారీ కుంభకోణం
- సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో వెల్లడైన నిజాలు
- నిందితులకు బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదు
- అధికారుల అండతోనే అక్రమాలు
- జగన్ మోహన్ రెడ్డి రాజకీయాల నుండి తప్పుకోవాలి

2లో..

## బొత్స సవాళ్లకు మేం సిద్ధం: మండలిలో మంత్రి పార్థసారథి



అమరావతి: శాసన మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మంత్రి పార్థసారథి – వైకాపా నేత బొత్స సత్యనారాయణ మధ్య వాడీవేడి చర్చ జరిగింది. పరస్పరం సవాళ్లు, ప్రతిసవాళ్లు విసురుకున్నారు. తల్లికి వందనం కింద ప్రభుత్వం ఎవరికీ పూర్తిగా రూ. 15 వేలు ఇవ్వలేదని బొత్స అన్నారు. 15 శాతం మందికి తల్లికివందనం కింద కేవలం రూ. 7–8 వేలే చెల్లించారని చెప్పారు. ఏ నియోజకవర్గంలోనూ తల్లికి వందనం కింద పూర్తి డబ్బు చెల్లించలేదని బొత్స పేర్కొన్నారు. సభను తాను తప్పుదోవ పట్టించినట్లు రుజువు చేస్తే క్షమాపణ చెబుతానని చెప్పారు. విపక్ష నేత బొత్స చేసిన ఛాలెంజ్‌ను స్వీకరించేందుకు తాము సిద్ధమని మంత్రి పార్థసారథి వెల్లడించారు. 48 లక్షల మందికి 'అన్నదాత సుఖీభవ' ఇవ్వలేదని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఒక్క రైతుకు కూడా రూ. 20 వేలు ఇవ్వలేదని వైకాపా సభ్యులు చెప్పడం సరికాదన్నారు. మైక్ ఉంది కదా అని ప్రభుత్వంపై బురదజల్లి.. ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని మంత్రి సూచించారు. చర్చ అనంతరం శాసనమండలి శుక్రవారానికి వాయిదా పడింది. 2లో..

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి, ఇద్దరికీ తీవ్ర గాయాలు,





**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12:**

మంచిర్యాల- చెన్నూరు ప్రధాన రహదారి పై జైపూర్ మండలంలోని రసూల్ పల్లి వద్ద మోటార్ సైకిల్ అదుపుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో ఒకరు మృతి చెందినట్టు, ఇద్దరికీ తీవ్ర గాయాలైనట్టు జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్ తెలిపారు, జైపూర్ ఎస్సై జి. రాజశేఖర్, మాట్లాడుతూ జగిత్యాల జిల్లాకు చెందిన తూర్పాటి అభి, పురాణం రవి, అరుణ్ అనే ముగ్గురు యువకులు 11వ తేదీన సాయంత్రం పత్తి పని కూలి గురించి చెన్నూరుకు వెళ్లినట్టు, చెన్నూరులో పని పూర్తి చేసుకుని తిరిగి హోండా యూనికార్న్ మోటార్ సైకిల్ నెంబర్ ఞూ-15దీజీ7741 పై వారి స్వగ్రామానికి తిరిగి వెళుతుండగా రసూల్ పల్లె వద్ద మోటార్ సైకిల్ అద్భుతప్పి డివైడర్ ను ఢీకొనడంతో తూర్పాటి అభి తలకు గాయమై అక్కడికి అక్కడే మరణించినట్టు, మిగతా ఇద్దరూ తీవ్ర గాయాలు పాలు కావడంతో మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్టు, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు

# చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలి: అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్.






**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

మహబూబాబాద్ జిల్లా లో

చట్టాలపై ప్రతీ ఒక్కరికి అవగాహన అవసరమని, కావున చట్టాల గురించి తెలుసుకోవాలని అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్సె కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ అన్నారు.మహబూబాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కురవి మండలంలోని రాజోలు జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వి. రాజ్ కృష్ణ మాట్లాడుతూ..విద్యార్థులకు చట్టాలపై అవగాహన అవసరమని పేర్కొన్నారు. బాలల హక్కులు, బాల్య వివాహాల నిరోధం, ర్యాగింగ్ నిరోధక చట్టాలు, గుడ్ టచ్-బ్యాడ్ టచ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళా రక్షణ చట్టాలు, లైంగిక వేధింపుల నిరోధక చట్టం గురించి అవగాహన కల్పించారు. ఉచిత న్యాయ సేవలు, పేద, బలహీన వర్గాల ప్రజలు ఉచిత న్యాయ సహాయం ఎలా పొందాలి, న్యాయ సేవలు ఎక్కడ అందుబాటులో ఉంటాయో వివరంగా తెలిపారు. చట్టాలపై అవగాహన ఒకరిని నేరాల భారిన పడకుండా కాపాడుతుందని, చట్టాలపై అవగాహన అన్యాయం పై పోరాడడానికి సహాయపడుతుందని అన్నారు. న్యాయం అందరికీ అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ పనిచేస్తుందని, అవకాశాలను వినియోగించుకోవాలని కోరారు.అనంతరం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారు రూపొందించినటువంటి లఘు చిత్రాలను ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ రావు, ఉపాధ్యాయులు మోహన్, నరేష్, కిషన్, రాజేశ్వరి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఏటీఎంలో జమ చేయాల్సిన రూ.57లక్షలతో పరారైన వ్యాన్ డ్రైవర్



హైదరాబాద్: ఏటీఎంలో జమ చేయాల్సిన డబ్బులతో వ్యాన్ డ్రైవర్ పరారైన ఘటన హైదరాబాద్‌లో జరిగింది. గచ్చిబౌలి పీఎస్ పరిధిలోని గోపన్‌పల్లి యాక్సిస్ బ్యాంకు ఏటీఎంలో నగదు జమ చేసేందుకు సీఎంఎస్ సిబ్బంది వెళ్లారు. గార్డు, కస్టోడియన్లు లేని సమయం చూసి వ్యాన్‌తో సహా నగదు తీసుకుని డ్రైవర్ అజిత్ పరారయ్యాడు. వాహనాన్ని తెల్లాపూర్ వద్ద వదిలేసి అక్కడి నుంచి ఉడాయించాడు. నిందితుడి కోసం గచ్చిబౌలి పోలీసులు ప్రత్యేక బృందాలతో గాలింపు చేపట్టారు.

# ఎన్ని కార్పోరేషన్‌లు అయినా ఎగిరేది గులాబీ జెండాయే

మొదటిపేజీ తరువాయి

కార్యకర్తలు మాత్రం చెక్కుచెదరకుండా కేసీఆర్ నాయకత్వంలోనే ఉన్నారని ప్రశంసించారు. మొత్తం హైదరాబాద్‌లోనే శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీకి నంబర్ వన్ కోటగా నిలిచింది. స్వార్థ ప్రయోజనాల కోసం కొందరు వెళ్లినా, బంగారం వంటి కొత్త నాయకులు వందల సంఖ్యలో పార్టీలో చేరుతున్నారు.

శేరిలింగంపల్లిలోని 24 డివిజన్లలో క్లీన్ స్వీప్ చేసే సత్తా మనకుందని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు హామీలతో అరిచేతుల వైకుంఠం చూపి అధికారం దక్కించుకుందని కేటీఆర్ విమర్శించారు. మరోవైపు బీజేపీ 12 ఏళ్లుగా తెలంగాణకు 12 పైసల పని కూడా చేయలేదని, అది 'పూజకు పనికిరాని పువ్వు' అని ఎద్దేవా చేశారు. 'వెట్టి పనికైనా, మట్టి పనికైనా మనోడే ఉండాలి' అన్న నానుడిని గుర్తు చేస్తూ, తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని కేటీఆర్ పేర్కొన్నారు.

నగరంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయని కాంగ్రెస్ పాలనలో హైదరాబాద్ ప్రతిష్ట దెబ్బతింటోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టపగలే సుల్తాన్ బజార్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో దోపిడీలు, చందానగర్‌లో జ్యువెలరీ షాపులపై దాడులు, హత్యలు జరుగుతున్నాయని మండిపడ్డారు. రాష్ట్రంలో వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు కుదేలయ్యాయని, కొత్త కొలువులు రాకపోగా ఉన్నవి పోయే పరిస్థితి ఏర్పడిందని విమర్శించారు. త్వరలో రాబోయే కార్పొరేషన్ ఎన్నికల కోసం డివిజన్ల వారీగా సమావేశాలు నిర్వహించి పార్టీని మరింత పటిష్టం చేస్తామన్నారు కేటీఆర్. ఎమ్మెల్యే లేడని భయపడకండి, మీకు అండగా నేను, తలసాని శ్రీనివాస్ యాదవ్, అరికెపూడి, కృష్ణారావు ఉంటాం. ఏ అవసరమొచ్చినా మేము అందుబాటులో ఉంటామని కేటీఆర్ హామీ ఇచ్చారు. తప్పుడు ఓటు వేస్తే ఐదేళ్ల పాటు శిక్ష అనుభవించాల్సి వస్తుందని, ఓటు వేసే ముందు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని.. ముఖ్యంగా మహిళా లోకానికి కేటీఆర్ విన్నవించారు. చదువుకున్న యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, విజయ్ కుమార్ రెడ్డి వంటి యువకులు పార్టీకి ఆస్తి అని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు తలసాని శ్రీనివాస్ యాదవ్, జగదీష్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు , నేతలు పాల్గొన్నారు.

# లిక్కర్ స్కామ్ క్షమించరాని నేరం

మొదటిపేజీ తరువాయి

ఏపీ లిక్కర్ స్కామ్ విషయంలో సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పునిచ్చిందని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఇది రూ.3500 కోట్ల భారీ కుంభకోణమని, నిందితుడు రాజ్ కసిరెడ్డికి బెయిల్ ఇచ్చే ప్రసక్తే లేదని న్యాయస్థానం స్పష్టం చేసిందన్నారు. రాజకీయ నాయకులు, అధికారుల అండతోనే ఈ స్కామ్ జరిగిందని సాక్షాత్తు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు వ్యాఖ్యానించారని పేర్కొన్నారు. ఢిల్లీ లిక్కర్ స్కామ్ లో ప్రముఖ నాయకులు జైలుకు వెళ్లారని, అప్పటి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ప్రత్యేక చట్టాలు ఏమీ లేవని విమర్శించారు. సిట్ విచారణలో పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, ధనుంజయరెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తదితరుల పాత్ర వెలుగులోకి వచ్చిందని తెలిపారు. ఈ స్కామ్ కేవలం ధనానికి సంబంధించింది మాత్రమే కాదని, వేలాది మంది ప్రాణాలు, లక్షలాది మంది ఆరోగ్యంతో ముడిపడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యంతో నిరుపేద కుటుంబాలను ఆర్థికంగా దెబ్బతీశారని ధ్వజమెత్తారు. ఇంత భారీ పాపానికి ఒడిగట్టిన జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు క్షమాపణ చెప్పి, ఎమ్మెల్యే పదవితో పాటు రాజకీయాల నుండి వైదొలగాలని డిమాండ్ చేశారు.

# చుంచులూరు లో ఉన్నత పాఠశాలలో శుభ దిన్ భోజన్ కార్యక్రమం.

మర్రిపాడు మండల పరిధిలోని చుంచులూరు గ్రామంలోనీ ఉన్నత పాఠశాలలో శుభ దిన్ భోజన్



కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన తిరుపతి లోని బాలాజీ టింబర్స్ అధినేత కంచి రాము పుట్టినరోజు సందర్భంగా వారి కుమార్తె మన్విత,అల్లుడు రాగదీప్ లు విద్యార్థులకు రుచికరమైన విందు భోజనాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విజయభాస్కర్ మాట్లాడుతూ కొన్ని ప్రత్యేకమైన సందర్భాలలో దాతలు ముందుకు వచ్చి విద్యార్థులకు విందు భోజనాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్రాంత మండల విద్యాశాఖ అధికారి జొన్నా.సత్యనారాయణ,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ. 10,00,116 విరాళం

టిటిడి ఆధ్వర్యంలోని ఎస్వీ గోసంరక్షణ ట్రస్ట్ కు రూ. 10,00,116 విరాళాన్ని తిరుపతికి చెందిన బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ తనయుడు కుప్పాల నీలేష్ కుమార్ గురువారం అందించారు. ఈ మేరకు విరాళం డిడిని టిటిడి అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి కి తిరుపతిలోని అడిషనల్ ఈవో నివాస గృహంలో దాత అందజేశారు. ఈ సందర్భంగా దాత కుప్పాల నీలేష్ కుమార్ ను అడిషనల్ ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి అభినందించారు.

# హిందువుల మనోభావాలు దెబ్బతింటాయి

మొదటిపేజీ తరువాయి



అదే విధంగా భారత ఆహార సంస్థకు (ఎఫ్‌సీఐ) 2014 -15 వానా కాలంలో సరఫరా చేసిన బియ్యానికి సంబంధించి తెలంగాణకు బకాయి పెట్టిన రూ.1,468.94 కోట్లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రి జోషిని సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ విజ్ఞప్తి చేశారు. వానా కాలం పంటకు సంబంధించి 53.73 లక్షల మెట్రిక్ టన్నులకు (ఎల్‌ఎంటీ) అనుమతించారని.. కానీ భారీగా పంట ఉత్పత్తి కావడంతో.. అదనంగా 18 ఎల్‌ఎంటీలు తాము సేకరించినందున ఆ మొత్తాన్ని 10 శాతం నూకతో ఎఫ్‌సీఐ సేకరించాలని కేంద్ర మంత్రికి వారు విజ్ఞప్తి చేశారు.

# నాలుగేళ్ల మోడీ విదేశీ ఖర్చు రూ. 462.58కోట్లు

మొదటిపేజీ తరువాయి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ సమ్మిట్‌లో పాల్గనడంతో పాటు మార్సెయిల్‌లో భారత రాయబార కార్యాలయాన్ని ప్రారంభించారు. 2023 జూన్‌లో అమెరికా పర్యటనకు రూ.22.8కోట్లు వ్యయం కాగా, 2021 సెప్టెంబర్‌లో అమెరికా సందర్శనకు రూ.19.6 కోట్లు ఖర్చు చేశారు. ఈసందర్శనల ఉద్దేశ్యం క్వాడ్ సదస్సు, ఐక్యరాజ్యసమితిలో ప్రసంగించడం. అమెరికా, యుఎఇ, జపాన్‌లలో ఒక్కో దేశాన్ని నాలుగు సార్లు సందర్శించారు. ఫ్రాన్స్‌ను మూడు సార్లు, బ్రిటన్, రష్యా, బ్రెజిల్, దక్షిణాఫ్రికాల్లో ఒక్కోదేశాన్ని రెండు సార్లు సందర్శించారు. దౌత్య సంబంధాల బలోపేతం కోసం ఈ పర్యటనలు చేసినట్లు ప్రధాని మోడీ పేర్కొన్నప్పటికీ.. దేశంలో ఓ వైపు ఇప్పటికీ ఆహారం, వసతి కోసం ఇబ్బందిపడుతుండటం గమనార్హం. ఈ సందర్శనల కోసం వినియోగించే ప్రభుత్వ వ్యయాన్ని ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికోసం ఖర్చు చేయాలని పలువురు మేథావులు, నిపుణులు పేర్కొంటున్నారు.విదేశీ ప్రయాణాల కోసం అత్యధదిక వ్యయంపై ప్రతిపక్షాలు గతంలో ప్రశ్నలు లేవనెత్తిన సంగతి తెలిసిందే.

# మనుబోలులో వైఎస్ షర్మిలా రెడ్డి మన్రేగా పరిరక్షణ యాత్ర

మొదటిపేజీ తరువాయి

నెల్లూరు జిల్లాకు చేరుకున్న ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి మనుబోలు మండలం అక్కంపేట గ్రామం వద్ద మన్రేగా పరిరక్షణ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో రాష్ట్రం సస్యశామలంగా ఉండేదని, ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ వంటి అనేక పథకాలు పేదలకు ఎంతో మేలు చేశాయని తెలిపారు. వైఎస్సార్ ఆశయాల నుంచే ఉపాధి హామీ పథకం పుట్టిందని, 2006లో బండ్లపల్లిలో మన్మోహన్ సింగ్, సోనియా గాంధీ దీనిని ప్రారంభించారని గుర్తు చేశారు. వైఎస్సార్ హయాంలో 1.10 కోట్ల జాబ్ కార్డులు ఉండేవని, వలసలు తగ్గాయని, కూలీలకు అనేక సౌకర్యాలు ఉండేవని వివరించారు.

ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు. కాంగ్రెస్ తెచ్చిన పథకం అన్న కక్షతో మోదీ దీనిని నీరుగారుస్తున్నారని మండిపడ్డారు. కొత్తగా తెచ్చిన విబి గ్రామ్ జి చట్టం వల్ల గ్రామసభల హక్కులు పోయి, నిర్ణయాధికారం కేంద్రం చేతికి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి కూలీలను కాంట్రాక్టర్ల వద్ద లేబర్ సప్లై కింద మార్చే కుట్ర జరుగుతోందని, ఈ చట్టం వల్ల రాష్ట్రంపై ఏడాదికి 5 వేల కోట్ల అదనపు భారం పడుతుందని తెలిపారు. అప్పుల్లో ఉన్న రాష్ట్రం ఇంత భారం మోయలేదని పేర్కొన్నారు.

ఈ అక్రమ చట్టానికి చంద్రబాబు మద్దతు ఇవ్వడం ద్రోహమని, జగన్ సైతం మోదీకి బానిసలా వ్యవహరిస్తూ వ్యతిరేకించడం లేదని దుయ్యబట్టారు. రాష్ట్రంలోని టీడీపీ, జనసేన, వైసీపీ పార్టీలు మోదీకి గులాంగిరీ చేస్తున్నాయని, ఎవరికీ రాష్ట్ర అభివృద్ధిపై చిత్తశుద్ధి లేదని విమర్శించారు. మన్రేగా చట్టం కోసం పోరాటం ఉధృతం చేయాలని, రాష్ట్రంలో మార్పు రావాలంటే ప్రజలు కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మళ్ళీ సువర్ణ అధ్యాయం మొదలవుతుందని షర్మిలా రెడ్డి తెలిపారు.

చట్టం పునరుద్ధరణ జరిగే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఏపీ బ్రాండ్‌ను నిలబెడుతున్న కూటమి ప్రభుత్వం

మొదటిపేజీ తరువాయి

ఉచిత బస్సు ప్రయాణం, దీపం పథకం ద్వారా ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీతో మహిళల ఆత్మగౌరవాన్ని పెంచామని పేర్కొన్నారు. 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు అందజేసి వ్యవసాయానికి అండగా నిలిచామన్నారు.

ఎన్టీఆర్ భరోసా కింద 63 లక్షల మందికి ఇంటి వద్దే పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, యువత కోసం మెగా డీఎస్సీ ద్వారా 15,941 టీచర్ పోస్టులు, 5,757 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ చేపట్టినట్లు తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చొరవతో గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు పల్లె పండుగ ద్వారా వేలాది అభివృద్ధి పనులు జరుగుతున్నాయని వెల్లడించారు. కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఆమె కొనియాడారు.

# 114 రఫేల్ జెట్ల కొనుగోలుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్..!

మొదటిపేజీ తరువాయి

అయితే, ఏడాది చివరి నాటికి ఈ కొనుగోళ్ల కోసం ఇరు దేశాల మధ్య అధికారిక ఒప్పందం జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

ఈ 114లో 88 సింగిల్ సీట్, 26 ట్విన్ సీట్ వేరియంట్లు భారత వాయుసేన (ఞాఫీ)లో విధులు నిర్వర్తించనున్నాయి. అలాగే మేక్ ఇన్ ఇండియా కార్యక్రమంలో భాగంగా స్థానికంగా తయారీ, అసెంబ్లీ వంటి వాటి కోసం ఫ్రాన్స్‌కు చెందిన రఫేల్ మాతృ సంస్థ డసో ఏవియేషన్.. భారత్‌లోని ప్రయివేటు రంగ సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకోనుంది. భారత వాయుసేన వద్ద ఇప్పటికే 36 రఫేల్ యుద్ధవిమానాలు ఉన్నాయి.

# బొత్స సవాళ్లకు మేం సిద్ధం: మండలిలో మంత్రి పార్థసారథి

మొదటిపేజీ తరువాయి




గంటన్నరపాటు నడపాలని నిర్ణయం శాసనమండలి బీఏసీ సమావేశం జరిగింది. అన్ని పార్టీల సభ్యులతో చర్చించి పలు నిర్ణయాలను మండలి బీఏసీ తీసుకుంది. మండలిని ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 గంటల వరకు నడపాలని నిర్ణయించినట్లు మండలి ఛైర్మన్ మోషేన్ రాజు తెలిపారు. "ప్రశ్నోత్తరాలు రోజూ గరిష్ఠంగా గంటన్నరపాటు నడపాలని నిర్ణయించాం. సభ్యుల ప్రశ్నలు, మంత్రుల సమాధానాలు క్లుప్తంగా ఇవ్వాలి" అని మోషేన్ రాజు తెలిపారు.

# వాణిజ్య పరిమాణ ఎన్‌డీపీఎస్ కేసులో 20 ఏళ్ల కఠిన జైలు శిక్ష

## మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై పోలీసులు కఠిన చర్యలు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 12 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ లో వాణిజ్య పరిమాణంలో మాదకద్రవ్యాల అక్రమ రవాణాకు సంబంధించిన ఎన్‌డీపీఎస్ కేసులో నిందితులకు కోర్టు కఠిన శిక్ష విధించింది. ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన క్రైమ్ నంబర్ 195/2023, ఎస్‌సీ (ఎన్‌డీపీఎస్) నెం. 04/2024 కేసులో ఎన్ డి పి సి చట్టం యు/ఎస్ ఈ సి 8(సి) ఆర్/డబ్ల్యూ 20(బి)(ఙఙ)(సి) కింద విచారణ జరిపిన 1వ అదనపు జిల్లా జడ్జి (ఏ డి జె) కోర్టు, హనుమకొండ న్యాయమూర్తి బి. అపర్ణాదేవి తీర్పు వెలువరించారు.యు/ఎస్ ఈ సి 235(2) సిఆర్.పి సి ప్రకారం నిందితులకు ఒక్కొక్కరికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు



రూ.1,00,000 జరిమానా విధించారు.ఈ కేసులో ఫిర్యాదుదారు జి. రాజ్ కుమార్, అప్పట్లో ఎస్ఐగా ఎల్కతుర్తి పీఎస్‌లో పనిచేసి ప్రస్తుతం సీసీఎస్ వరంగల్‌లో విధులు నిర్వహిస్తున్నారు.నిందితులు ఏ 1: కోలి రాజ వర్మ (23), స/ఓ జగదీష్, కోలి, ఉన్ గ్రామం, ఖర్గోన్ జిల్లా, మధ్యప్రదేశ్ రాష్ట్రం ఏ 2: నామ్‌దేవ్ సాహెబ్ రావు పటేల్ (51), స/ఓ సాహెబ్ రావు, దేవురే, అఖుల్ఖేడ నవా గ్రామం, జల్గాం జిల్లా, మహారాష్ట్ర రాష్ట్రంఈ కేసులో దర్యాప్తు అధికారి ఎ. ప్రవీణ్ కుమార్, అప్పట్లో సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎల్కతుర్తి (ప్రస్తుతం ఐటీ కోర్‌లో విధులు)గా వ్యవహరించారు.ప్రస్తుతం ఎల్కతుర్తి పీఎస్‌లో సీఐలుగా పులి రమేష్, ఎ. ప్రవీణ్ కుమార్ విధులు నిర్వహిస్తున్నారు. కోర్టు అనుసంధాన అధికారిగా కె. పరమేశ్వరి (ఏఎస్ఐ) పనిచేశారు. కేసు నిర్వహణలో సీడీఓ పి. అనూష (డబ్ల్యూపీసీ 2818) కీలక పాత్ర పోషించారు.ప్రభుత్వ అభియోగాధికారి బోలెద్ల రాజమల్లారెడ్డి వాదనలు వినిపించగా, కోర్టు సాక్ష్యాధారాలను పరిశీలించి నిందితులకు శిక్ష విధించింది.ఎన్‌డీపీఎస్ చట్టం కింద మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై పోలీసులు కఠిన చర్యలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

# మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్ ఐఏఎస్ అధికారి శ్రీమతి సృజన గారికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

**జన సముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13**

శేర్లింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి శ్రీమతి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శుభసందర్భంగా మాదాపూర్ లోని న్యాక్ బిల్డింగ్ – సైబరాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో తాజా మాజీ కార్పొరేటర్లు దొడ్ల వెంకటేష్ గౌడ్ . రాగం నాగేందర్ యాదవ్ గారు, ఉప్పలపాటి శ్రీకాంత్ , సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి. భాస్కర్ . కృష్ణ రెడ్డి తో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి సత్కరించి శుభాకాంక్షలు తెలియచేసిన పిఏసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ ఈ సందర్భంగా పి ఏ సి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పునర్వ్యవస్థీకరణలో భాగంగా నూతనంగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కు తొలి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారి శ్రీమతి జి. సృజన బాధ్యతలు స్వీకరించిన శు



భసందర్భంగా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మెరుగైన మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధిపై సైబరాబాద్ కమీషనర్ సృజన ప్రత్యేక దృష్టి సారించిన్నట్లు పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో నెలకొన్న పలు సమస్యలు మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ శ్రీమతి సృజన ఐ ఏ ఎస్ తో చర్చించడం జరిగింది , పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని, అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని, పనులలో వేగం పెంచాలని సకాలంలో నిధులు మంజూరు అయ్యేలా చూడలని , అభివృద్ధి పనులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడలని,ప్రజలకు అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేయాలని, రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని, చెరువుల సుందరికరణ, పార్క్ ల అభివృద్ధి పనులలో ప్రత్యేక దృష్టి సారించాలని పి ఎ సి చైర్మన్ గాంధీ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగినది.

ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని, శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని పి ఏ సి చైర్మన్ గాంధీ తెలియచేసారు.

దీని పై సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సృజన ఐ ఏ ఎస్ సానుకూలంగా స్పందించడం జరిగినది.

# కేంద్ర చట్టాలకు వ్యతిరేకంగా కదం తొక్కిన కార్మిక సంఘాలు..

**పినపాక, జన సముద్రం న్యూస్ , ఫిబ్రవరి 12.**

కేంద్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సార్వత్రిక సమ్మెను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ,పినపాక మండల కేంద్రంలో కార్మిక--కర్షక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. దేశవ్యాప్తంగా కార్మిక హక్కులు, రైతు సంక్షేమం, ప్రజా రంగ సంస్థల పరిరక్షణ వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలను వ్యతిరేకిస్తూ ఈ సమ్మె చేపట్టినట్లు సంఘాల నాయకులు తెలిపారు.

ఈ సందర్భంగా మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, తాసిల్దార్ కార్యాలయం ఎదుట భారీగా చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. చేతుల్లో ప్లకార్డులు పట్టుకుని కేంద్ర ప్రభుత్వ విధానాలకు



వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని, కార్మిక చట్టాలలో చేసిన మార్పులను రద్దు చేయాలని, రైతులకు కనీస మద్దతు ధర హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు దుబ్బ గోవర్ధన్, సిఐటీయూ నాయకురాలు సోనా మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలు సామాన్య ప్రజలకు, ముఖ్యంగా కార్మికులు మరియు రైతులకు తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల వేలాది మంది ఉద్యోగాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని అన్నారు. గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి పనులకు తగిన నిధులు కేటాయించడం లేదని అవసరమైతే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం తాసిల్దార్ గోపాలకృష్ణకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ సంఘాల ప్రతినిధులు, కార్మికులు, రైతులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం శాంతియుతంగా కొనసాగింది.

# కొత్త గుంపు ప్రజల కరెంటు కష్టాలను తీర్చిన అధికారులు.

**పినపాక, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 12.**

– టౌన్ ఫీల్డర్ కు మార్చిన విద్యుత్ శాఖ అధికారులు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, జానంపేట గ్రామపంచాయతీ పరిధిలో గల కొత్తగుంపు గ్రామంలో నివాసం ఉంటున్న ప్రజలు విద్యుత్ అంతరాయంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. గతంలో ఎన్నోసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన తగిన పరిష్కారం కాలేదు. ప్రస్తుత శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు దృష్టికి తీసుకెళ్లిన వెంటనే కొత్తగుంపు గ్రామస్తుల కోరికను



నెరవేర్చారు. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ పోనెం ఉమామహేశ్వరి, ఉప సర్పంచ్ దాట్ల రాజేష్, ఏ ఎల్ ఎం మురళి శ్రీకారం చుట్టారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న ప్రజల కల నెరవేరినందుకు స్థానిక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, స్థానిక సర్పంచ్ ఉప సర్పంచ్లకు, ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, ఆవుల సునీల్, జరుపుల రాము, విజయ క్రాంతి రిపోర్టర్ అత్తి లక్ష్మీనారాయణ, జానంపేట వార్డు సభ్యులు పాటిబండ్ల సత్యనారాయణ, పోలిశెట్టి హరీష్, పొనుగోటి చందర్ రావు, గ్రామస్తులు కందులు జయరాజు, అన్నం అనిల్, బాలకృష్ణ, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ గురు సంత్ రవిదాస్ గారి జన్మదిన వేడుకలు జరుపుకున్న మోచి కమిటీ సభ్యులు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13**

కూకట్పల్లి పరిధిలో సంత్ రవిదాస్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని గురువారం రోజున మూసాపేట్ జనతా నగర్, మోచి బస్తీలోని రవిదాస్ జీ ఆలయాన్ని మోచి సంఘం వారి ఆహ్వానం మేరకు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు విచ్చేసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. వారి ఆహ్వానాన్ని మన్నించి ఆలయ సందర్శనకు విచ్చేసిన వడ్డేపల్లి రాజేశ్వరరావు ని మూసాపేట్ మోచి కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.

అనంతరం వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ



సంత్ శిరోమణి జగద్గురు రవిదాస్ జీ మహారాజ్ సమాజానికి సమానత్వం, మానవత్వం, ఐక్యత వంటి గొప్ప విలువలను బోధించిన మహనీయుడని పేర్కొన్నారు. కుల, మత భేదాలు లేకుండా అందరూ సమానమే అనే సందేశాన్ని తన జీవితంతోనే చూపించిన మహాపురుషుడని కొనియాడారు. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి సంత్ రవిదాస్ జీ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన బోధనలు నేటి యువత తప్పక ఆచరించాల్సినవని తెలిపారు.ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారం ఉంటుందని రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ సీనియర్ బిజెపి నాయకులు కర్మాడాకయ్య, ఐలయ్య యాదవ్, శేఖర్ గుప్తా, సాయి,మోచి కమిటీ నాయకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వల్భాపుర్ గ్రామ పంచాయతీ నూతన భవనానికి భూమి పూజ





## గ్రామ అభివృద్ధే లక్ష్యం: సర్పంచ్ శ్వేత శ్రీనివాస్

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 12 (జనసముద్రం):**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపూర్ గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ శ్వేత శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు సౌకర్యవంతమైన పంచాయతీ భవనం నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో అన్ని అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ అనిల్ కుమార్, వార్డు సభ్యులు రేణుక, కుమార్, శ్రీను, రాధ, కిషోర్, అరుణ, సునీత, నాగరాజు, ముక్క లావణ్యతో పాటు గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

భూమి పూజ అనంతరం గ్రామ అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని గ్రామ పెద్దలుపిలుపునిచ్చారు.

# క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సహాయం

**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12 రాజన్న సిరిసిల్ల జిల్లా రూరల్ రిపోర్టర్ రెడ్డిమల్ల నర్సయ్య**

ప్రాథమిక పాఠశాల శివనగర్ సిరిసిల్లలో ఒకటవ తరగతి చదివే ఎం నికేష్ 24డిసెంబర్2025 రోజున నీటి సంపులో పడి మృతి చెందడం జరిగింది నికేష్ తల్లి లావణ్య క్యాన్సర్ తో పోరాటం చేస్తున్నారు ఒకవైపు కుమారుడు చనిపోయి బాధతో కృంగిపోతూ మరోవైపు మహమ్మారి క్యాన్సర్ తో పోరాడుతున్నారు లావణ్య ఆర్థిక పరిస్థితి బాగ లేనందున ఉపాధ్యాయ బృందం 8500 రూపాయలు మరియు ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థులు 2000 రూపాయలు




ఆర్థిక సహాయం చేయడం జరిగింది. మానవత దృక్పథం తో ఎవరైనా దాతలు ఉదార స్వభావంతో లావణ్య గారికి సహాయం చేసి ఆదుకోగలరని కోరుతూ సహాయం చేయదలచిన వారు కింది నెంబర్ కు ఫోన్ పే చేయగలరు

# సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల విద్యార్థుల ప్రతిభ.





## బాల్ బ్యాట్మెంటన్ క్రీడలో రాష్ట్ర స్థాయిలో ఎంపిక.

**బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్ ప్రతినిధి, గురువారం, ఫిబ్రవరి12:-**

ఖమ్మం పట్టణంలోని సర్దార్ పటేల్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ క్రీడల్లో బాల్ బ్యాడ్మింటన్ లో బోనకల్ సోషల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల, పాఠశాల విద్యార్థులు అండర్ 17 అండర్ 19 విభాగం లో అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడంతోపాటు రాష్ట్ర స్థాయికి ఎంపిక అయ్యారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ పద్మావతి, పిటి కళా సంధ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు. అత్యంత ప్రతిభ కనబరిచిన మధులత, మనీషా, ఆకాంక్ష, రాజేశ్వరి లను

# అక్రమంగా నిర్మించిన భవనాలను సీజ్ చేసిన అధికారులు

**మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

మల్కాజిగిరి జిహెచ్ఎంసి సర్కిల్-5 పరిధిలోని గౌతమ్ నగర్, నరసింహ రెడ్డి నగర్,పివిఎన్ కాలనీ లలో జిహెచ్ఎంసి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించిన పలు భవనాలన టౌన్ ప్లానింగ్ అధికారి ఏసిపి శ్రీనివాసరావు వారి బృందంతో కలిసి ప్లాన్లకు విరుద్ధంగా అనధికారికంగా చేపట్టిన భవన నిర్మాణాలను యు/ఎస్ 461-ఎ ఆఫ్ జిహెచ్ఎంసి ఆ 1955 కింద నిర్మాణాలకు బ్యానర్ లను ఏర్పాటు చేసి సీజ్ చేసినట్లు టౌన్ ప్లానింగ్ అధికారుల




తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలను చేపడితే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

# దేశవ్యాప్తంగా కార్మిక హక్కుల్ని కాపాడుకుందాం : బత్తుల వెంకటేశ్వర్లు.

**బూర్గంపాడు, జన సముద్రం న్యూస్, ఫిబ్రవరి 12.**

సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘాలు పిలుపులో భాగంగా బూర్గంపాడు మండల కేంద్రంలో ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని తాసిల్దార్ ఆఫీస్ ముందు నిర్వహించడం జరిగింది.ఈ సమ్మె కార్యక్రమానికి సిఐటియు మండల కన్వీనర్ రామనాథం అధ్యక్షత వహించగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లును రద్దు చేయాలని మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని




పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వం 90 శాతం నిధులు రాష్ట్రాలకు ఇవ్వాలని 10 శాతమే రాష్ట్రం భరించాలని డిమాండ్ చేశారు.నూతన విద్యుత్తు బిల్లు, నూతన విత్తన చట్టం రద్దు చేయాలని కనీస వేతనం 26000 ఇవ్వాలని స్కిమ్ వర్కర్స్ నీ ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా సమ్మెకు కార్మికుల పిలుపులో భాగంగా బూర్గంపాడు తాసిల్దార్ మెడ ప్రసాద్ కు వినతి పత్రం ఇచ్చి కార్మిక హక్కుల్ని కాపాడాలని ప్రభుత్వానికి వినతిపత్రం ఇవ్వటం జరిగింది.ఈ కార్యక్రమంలో

కో కన్వీనర్ గుంటక కృష్ణ రైతు సంఘం నాయకులు కందుకూరి నాగేశ్వరావు అంగన్వాడి మండల కార్యదర్శి అను సూర్య, ఆశా వర్కర్ నాగమణి, బుచ్చమ్మ, భారతి ,విజయ, మధ్యాహ్నం భోజనం ఆకుల పద్మ, ధరా వత్ బుజ్జి, పుష్ప ,పంచాయతీ వర్కర్ వెంకన్న, భాస్కర్, అమాలి సాయి వెంకటేశ్వర్లు పాల్గొన్న సంఘాలు అంగన్వాడి ఆశా వర్కర్ పంచాయతీ కార్మికులు మధ్యాహ్నం భోజనం కార్మికులు ఆటో కార్మికులు హమాలీ కార్మికులు బిల్డింగ్ రంగం కార్మికులు పాల్గొన్నారు.

# కార్మికులకు మరణ శాసనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ల రద్దుకై పోరాడుదాం

**మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి13**

మహాబూబాబాద్ జిల్లా

బయ్యారం మండలంలో కార్మికుల సమ్మె కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోళ్ల రద్దు చేయాలని విద్యుత్ సవరణ చట్టం 2025 వి బి జి రామ్ జి చట్టం విత్తన సవరణ చట్టం వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ నేడు బయ్యారం మండల కేంద్రంలో బయ్యారం మండల కార్మిక సంఘాలు రైతు సంఘాలు మరియు వివిధ పార్టీల ఆధ్వర్యంలో నేడు బయ్యారం మెయిన్ రోడ్డుపై కార్మిక చట్టాల రద్దుకై నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది ఈ కార్యక్రమం ఉద్దేశించి కార్మిక సంఘాల నాయకులు రైతు సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశ కార్మిక వర్గం సుదీర్ఘ కాలం పాటు అనేక పోరాటాలు త్యాగాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోల్డ్ గా తేవడం దాని అమలుకు పూనుకోవడం అత్యంత దుర్మార్గమైన దాని అన్నారు. చరిత్ర అంటే ఏమిటో తెలియని బిజెపి ప్రభుత్వం పోరాటాలను కార్మిక ఉద్యమాన్ని అణిచివేసి బిజెపి ప్రభుత్వం పోరాడి సాధించిన కార్మిక చట్టాలను హక్కులను స్వేచ్ఛను సౌకర్యాలను కల్పించకుండా కార్పొరేట్ శక్తులకు కార్మికుల శ్రమను యదేచ్ఛగా దోచుకునే విధానాన్ని తీవ్రంగా పరిగణించాలని కార్మిక సంఘాల అన్నారు భారతదేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలను కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నాన్ని ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడుకోవడానికి కార్మిక వర్గం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులు ప్రభుత్వ కార్మికుల గుర్తించాలని వారికి కనీస వేతనం 26,000 ఇవ్వాలని హమాలీ ఆటో



కార్మికులకు సంక్షేమ పూలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు నేడు మోడీ ప్రభుత్వం అమెరికాతో చేసుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు మే డే స్ఫూర్తితో పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని దినం యొక్క పోరాట స్ఫూర్తిని నేటి కార్మిక వర్గానికి తెలియకుండా చేసే ప్రయత్నం పూనుకున్నారు మన రాష్ట్రంతో పాటు ఇప్పటికే అనేక రాష్ట్రాల్లో పరిధినాలని 10 గంటలకు స్పీడ్ ఓవర్ టైమును 12 గంటలకు పెంచుతూ చట్ట సవరణలు చేశారు ఈ లేబర్ కోడ్లు ఈఎస్ఐపిఎఫ్ గ్రా డ్యూటీ పెన్షన్ మరియు ప్రసూతి ప్రయోజనం వంటి అన్ని ప్రయోజనాల్ని మింగేస్తాయి ఇవి అమరయితే అధిక శాతం కార్మికులకు చట్టపరంగా సామాజిక పద్ధతుల పరిధి నుండి గెంటి వేయబడతారు

మోడీ ప్రభుత్వం ఈ కోళ్లు వల్ల అసంఘటిత రంగ కార్మికులకు మంచి ప్రయోజనాలు ఉంటాయని అబద్ధ ప్రచారం చేస్తున్నారు భవన ఇతర నిర్మాణ ఇతర నిర్మాణ కార్మికులకు పని భద్రత పిఎఫ్ ఈఎస్ఐ వెల్ఫేర్ బోర్డు లో పేర్కొన్న పథకాలు ఎలా వర్తిస్తాయని నిబంధన లేబర్ కోడ్ లో నిర్దిష్టంగా లేదన్నారు అలానే అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజనం ఐకెపి ఉపాధి హామీ స్కీముల్లో పనిచేసిన వారిని కనీసం కార్మిక గుర్తించలేదన్నారు కార్పొరేట్ యజమానులకు కార్మికుల శ్రమను దేశ సంపదను యదేచ్ఛగా దోచుకునేందుకు బానిసత్వంలో నెట్టేందుకు ఈ నాలుగు లేబర్ కోళ్లు దోహదం చేస్తాయి అన్నారు కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక కార్పొరేట్ అనుకూల విధానాలను ఉపసంహరించుకునేలా కార్మిక వర్గం ప్రతిఘటనకు పూనుకోవాలి ఈ లేబర్ కోడ్స్ రద్దు అయ్యే వరకు ఐక్యంగా సమరసిర పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో కార్మిక సంఘ నాయకులు బిల్లా కంటి సూర్యం టియుసిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి

వల్లాలవెంకన్న సిఐటియు మండల కన్వీనర్

సారిక శ్రీను ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు

ఏపూరి వీరభద్రం ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు

ఎస్కేమోదార్ ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు రైతు సంఘం నాయకులు

మండ రాజయ్య వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు

గౌని ఐలయ్య అఖిల భారత రైతుకుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ,

ముల్కురి జగ్గన్న అఖిలభారత ఐక్య రైతు సంఘం జిల్లా నాయకులు

నంబూరి మధు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు

కుంట ఉపేందర్ సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు

కంబాల ముసలయ్య పార్టీ మండల అధ్యక్షులు

నాయిని శ్రీనివాస్ రెడ్డి గుగులోత్ కిషన్

అంగిరేకుల నాగేశ్వరావు మోహన్ సిఐటియు నాయకులు

పూజల లచ్చయ్య గుర్రం పూర్ణ టి నాయకులు

కుంజ వసంత చీకటి ఆదినారాయణ

ఐ ఎఫ్ టి యు

అంగన్వాడి ,ఆశ ,హమాలి, బిఓసి ఆటో, టైర్స్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా సంక్షేమం దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలి,

**~మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12, 2026:**

ప్రజా సంక్షేమం దిశగా ప్రభుత్వ శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ తో కలిసి సందర్శించి డివిజన్ పరిధిలో కొనసాగుతున్న పనులు, ప్రజా సంక్షేమ పథకాల అమలు అంశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ బెల్లంపల్లి డివిజన్ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులు, ప్రజల సంక్షేమ కార్యక్రమాలను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. కార్యాలయంలోని విభాగాలను పరిశీలించి



కార్యాలయ సొంత భవనం నిర్మాణం కొరకు స్థలాన్ని గుర్తించాలని అధికారులకు సూచించారు. బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని సందర్శించి ఈ నెల 13వ తేదీన జరగనున్న కౌంటింగ్ ప్రక్రియను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన త్రాగునీరు, ఇతర ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఓట్ల లెక్కింపులో ఎలాంటి



పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా లెక్కింపు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. పట్టణంలోని రామ్ నగర్ ప్రాంతంలో చేపట్టిన ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్మాణ పనులను సందర్శించి త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ సంపత్, తహసిల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 13న మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధం,

**~మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12, 2026:**

2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు పూర్తి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్లలో గల ఐజా ఇంజనీరింగ్ కళాశాలలో, బెల్లంపల్లి మున్సిపల్ పరిధిలోని బజార్ ఏరియాలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని చెన్నూర్ పట్టణంలో గల అటవీశాఖ కార్యాలయం వెనుక ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలోని సూపర్ బజార్ ఏరియాలో గల ఆర్.కె.సి.ఓ.ఎ. క్లబ్ లో, లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని పాత మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఓట్ల లెక్కింపు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. మంచిర్యాల



మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల కౌంటింగ్ కొరకు అదనపు సిబ్బందితో కలిపి 66 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 132 మంది కౌంటింగ్ సహాయకులు, బెల్లంపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 19 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 37 మంది కౌంటింగ్ సహాయకులు, చెన్నూరు మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 10 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 20 మంది కౌంటింగ్ సహాయకులు,, క్యాతనపల్లి మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 24 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 48 మంది కౌంటింగ్ సహాయకులు, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి అదనపు సిబ్బందితో కలిపి 9 మంది కౌంటింగ్ సూపర్వైజర్లు, 18 మంది కౌంటింగ్ సహాయకులను రాండమైజేషన్ ప్రక్రియ ద్వారా కేటాయించడం జరిగిందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ బెల్లంపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 34 వార్డులకు గాను 17 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, చెన్నూరు మున్సిపాలిటీకి సంబంధించి 18 వార్డులకు గాను 9 టేబుల్స్ ఏర్పాటు చేసి, 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, లక్షెట్టిపేట మున్సిపాలిటీకి సంబంధించి 15 వార్డులకు గాను 8 టేబుల్స్ ఏర్పాటు చేసి 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, క్యాతనపల్లి మున్సిపాలిటీకి సంబంధించి 22 వార్డులకు గాను 22 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున 2 రౌండ్లలో పూర్తి చేయడం జరుగుతుందని, మంచిర్యాల నగరపాలక సంస్థకు సంబంధించి 60 వార్డులకు గాను 60 టేబుల్స్ ఏర్పాటు చేసి రౌండ్ కి 1 వేయి ఓట్ల చొప్పున లెక్కించడం జరుగుతుందని తెలిపారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో సజావుగా సాగేలా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# గౌతమ్ నగర్ డివిజన్‌లో దీర్ఘకాలిక సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఠాగూర్ అరుణ్ సింగ్

**మల్కాజిగిరి 12 ఫిబ్రవరి (జనసముద్రం న్యూస్):**

మల్కాజ్‌గిరి నియోజకవర్గం, గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలో సంవత్సరాలుగా కొనసాగుతున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని జయగిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయ మాజీ చైర్మన్ ఠాగూర్ అరుణ్ సింగ్ అధికారులను కోరారు. గురువారం గౌతమ్ నగర్ కాలనీలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌతమ్ నగర్ రైల్వే గేట్ వద్ద ఆర్‌యూబీ (=ఖదీ) నిర్మాణం ఆలస్యం అవుతున్నదని, అలాగే మల్లికార్జున ప్రాంతంలో నెలకొన్న యూఎల్‌సీ సమస్యను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. జయగిరి లక్ష్మీనరసింహస్వామి నగర్‌లో నివసిస్తున్న ప్రజలకు క్రమబద్ధీకరణ చేపట్టాలని కోరారు.



డివిజన్ పరిధిలో డ్రైనేజీ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, పలు ప్రాంతాల్లో రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం అత్యవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదకర స్థితిలో ఉండి రోడ్డుకు ఆనుకుని ఉండటంతో పాదచారులు, వాహనదారులకు ప్రమాదం పొంచి ఉందన్నారు. సంబంధిత శాఖ అధికారులు తక్షణమే స్పందించి ప్రజల భద్రత కోసం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లో తాను బరిలో దిగనున్నట్లు ప్రకటించిన ఆయన, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ఇప్పటికైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించి గౌతమ్ నగర్ డివిజన్‌లోని సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి ,





**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

**జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12, 2026:**

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కన్నెపల్లి మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, మందుల నిల్వలు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు, సామాగ్రి సమకూరుస్తామని తెలిపారు. కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. పాఠశాలలో భోజనశాల నిర్మాణ పనులను ప్రారంభించాలని సూచించారు. మధ్యాహ్న భోజనంలో ఆహారం తయారీకి వినియోగిస్తున్న సామాగ్రిని పరిశీలించి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను మాత్రమే వినియోగించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేసి వార్షిక పరీక్షలకు సన్నద్ధం చేయాలని, సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాలపై విస్తృత అవగాహన కార్యక్రమం

**జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 12 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వ హించబడింది. ఈ కార్యక్రమాన్ని జేఆర్సి--జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్ సంస్థ ఆధ్వర్యంలో కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్స్ (షీ నావో) బృందం చేపట్టింది.

కార్యక్రమానికి కోఆర్డినేటర్ టి. శిరీష ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. బాల్యవివాహాలు బాలల భవిష్యత్తును చీకటిలో నెట్టివేస్తాయని, ముఖ్యంగా బాలికల విద్య, ఆరోగ్యం మరియు హక్కులపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చట్టపరమైన అవగాహన కలిగి ఉండి, బాల్యవివాహాలను అరికట్టేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సి.ఎస్.ఎం జ్ఞానేశ్వరి, జమున, గాయత్రి, చామంతి, జగన్ తదితరులు మాట్లాడుతూ బాల్యవివాహాల నిషేధ చట్టం--2006 ప్రకారం 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం నేరమని వివరించారు.



బాల్యవివాహాల వల్ల కలిగే శారీరక, మానసిక మరియు సామాజిక సమస్యలను ఉదాహరణలతో వివరించారు. గ్రామాల్లో అనుమానాస్పద బాల్యవివాహాల సమాచారం తెలిసిన వెంటనే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098 కు సమాచారం అందించాలని సూచించారు. బాలల హక్కుల పరిరక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు యువత పాత్ర ఎంతో ముఖ్యమని తెలిపారు. కార్యక్రమంలో మహిళలు, యువత, ఆశా వర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది తదితరులు పాల్గొని బాల్యవివాహాల నిర్మూలనకు తమ వంతు సహకారం అందించేందుకు ప్రతిజ్ఞ చేశారు. బాలల భవిష్యత్తు కోసం సమాజం మొత్తం బాధ్యతగా ముందుకు రావాలనే సంకల్పంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# ఎండాకాల త్రాగునీటి సమస్యల నివారణకు ముందస్తు ప్రణాళికపై సమావేశం







**ఎంపీడీవో ఎన్. విజయ్ కుమార్ అధ్యక్షతన సమావేశం**

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 12 (జనసముద్రం)**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో రాబోయే ఎండాకాలంలో త్రాగునీటి ఎద్దడి సమస్యలను నివారించుటకు ముందస్తు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయుటకై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులతో సంయుక్త సమావేశం నిర్వహించబడింది.

ఈ సమావేశానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎన్. విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు హాజరై తమ గ్రామాల్లో త్రాగునీటి పరిస్థితులను వివరించారు.

సమావేశంలో ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అనిల్, గ్రిడ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి సిహెచ్ రవి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ అనురాగ్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అధికారులు గ్రామాల వారీగా బోర్‌వెల్లు, మోటార్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల స్థితి, నీటి సరఫరా సమయాలు, మరమ్మతుల అవసరాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎక్కడైనా నీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయడానికి సిద్ధంగా ఉండాలని సూచించారు. గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రజల నుంచి ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి పరిష్కరించాలని, అధికారులు,సర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయాలని ఎన్. విజయ్ కుమార్ ఆదేశించారు.

ఎండాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

# ది పార్క్ అరేబియన్ మండిని ప్రారంభించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి ఫిబ్రవరి 13**



కూకట్ పల్లి నియోజకవర్గం , కె.పి.హెచ్.బి. డివిజన్ , 6 వ ఫేజ్ గురువారం రోజున నెక్సెస్ మాల్ లైన్ లో ది పార్క్ అరేబియన్ మండి ని కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు ప్రారంభించారు ఈ కార్యక్రమం లో తాజా మాజీ కార్పొరేటర్లు మందాడి శ్రీనివాస్ రావు, జూపల్లి సత్యనారాయణ, అభిలాష్ రావు, తిరుపతి రావు, నాగరాజు తదితరులు పాల్గున్నారు..

# భక్తితో భగవంతుని కొలిస్తే ముక్తి తథ్యం

**--వైభవంగా రుక్మిణి కల్యాణం**

**---ప్రవచకు లు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ**

జన సముద్రం న్యూస్ కోహెడ ఫిబ్రవరి 12: (కోహెడ ప్రసాదరావు)





భగవంతుడిని భక్తితో కొలిస్తే ముక్తితధ్యమని బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ అన్నారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రంలోని శుక్రతల్ (శుక్ర స్థల్) క్షేత్రములో గురువారం రోజున భాగవత సప్తహ ముగింపు సందర్భంగా ఆయన ప్రవచించారు. శుక మహర్షి పరీక్షిత్ మహారాజుకు భాగవతసప్తాహాన్ని బోధించి తద్వారా కైవల్యాన్ని ప్రసాదించిన చోటుగా శుక్రతల్ ప్రసిద్ధ క్షేత్రంగా పేరు పొందింది. తెలంగాణలోని నిర్మల్ పట్టణానికి చెందిన ముత్యం ఓం ప్రకాష్ గుప్తా పద్మా దంపతులు తమ తల్లిదండ్రులు ముత్యం ప్రేమలాభాయ్ నరసింహులు జ్ఞాపకార్థకంగా ఈ ప్రదేశంలో భాగవత సప్తాహాన్ని ఈనెల ఆరవ తేదీ నుండి ప్రారంభించారు. ప్రముఖ పురాణ ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ భాగవత సప్తాహాన్ని ప్రవచిస్తున్నారు. మంథని పట్టణానికి చెందిన గట్టు గీత - రమేశ్, డాక్టర్ దేవరాజ్ వసుధ ఆధ్వర్యంలో మంథని, ధర్మపురి, వేములవాడ, కరీంనగర్, సిద్దిపేట, హైదరాబాద్ తదితర జిల్లాలకు చెందిన సుమారు 150 మంది బ్రాహ్మణులు ,వైశ్యులు హాజరయ్యారు. భాగవత సప్తాహం ప్రవచనం శ్రవణం అత్యంత పుణ్య దాయకమని పైగా మోక్షప్రదాయకమని ప్రవచకులు బ్రహ్మశ్రీ పాలెపు భరత్ శర్మ అన్నారు. భాగమహాత్యం అత్యద్భుతంగా వివరించారు. శ్రీ కృష్ణ జననం నుండి అవతార సమాప్తి వరకు భక్తి రస సుదా సారంగా వివరించారు.భగవంతుని పూజించడం కీర్తించడం నామ సంకీర్తనం మోక్షమార్గంలో ప్రధానమని ఆయన అన్నారు. ఇంతకు తార్కారణంగా భాగవతంలోని అనేకమంది భాగవతోత్తం లో పుణ్య కథలను ఆయన కన్నులకు కట్టినట్టుగా వివరించారు. పరమ భక్తులైన ప్రహల్లాదుడు ఉద్దవుడు రంతిదేవుడు వంటి అనేకమంది భాగవతోత్తములు భగవంతుడిని సేవించి ముక్తి పొందారని చెప్పారు. భాగవత సప్తాహం ప్రతిరోజు భాగవతోత్తమ కథలతో భక్త జనానికి భక్తి రస తన్మయత్వాన్ని పంచారు. వ్యాసమహర్షి రచించిన భాగవతాన్ని సూత పౌరాణికుడు మునులకు చెప్పడం, వ్యాస పుత్రుడైన శుక మహర్షి పరీక్షిత్తు మహారాజుకు బోధించడం ప్రధాన ఘట్టంగా అనేక ఇతిహాస గాధలతో సోదాహరణగా సంస్కృత శ్లోకాలకు టీకా తాత్పర్యముతో భక్తులకు అర్థమయ్యే రీతిలో వివరించి ఆకట్టుకున్నారు. శ్రీకృష్ణ జన్మ ఘట్టం రోజున జన్మదిన వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. అలాగే గురువారం రోజున భాగవత సప్తాహ ముగింపు రోజున రుక్మిణీ కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. అలాగే ఇక్కడికి హాజరైన పలువురు భక్తులు తమ పితృదేవతలు తరించాలని కోరుతూ ఇక్కడి సంస్కృత పాఠశాలకు చెందిన వేద విద్యార్థులచే భాగవత సప్తాహ పారాయణాన్ని భావించారు. 5000 సంవత్సరాల క్రితం నాటి వట వృక్షం క్రింద పరీక్షణ్ మహారాజు కు శుక మహర్షి భాగవత సప్తహాన్ని బోధించిన స్థలముగా ఇక్కడి స్థల పురాణముగా పేర్కొంటారు. ఈ ప్రదేశంలో భాగవత సప్తాహాన్ని చెప్పించిన,ప్రవచించిన, హాజరైన, వారి పితృదేవతలు అలాగే వారు ఉద్ధరింపబడతారని భక్తుల ప్రగాఢ విశ్వాసం. నిత్యం భక్తుల భజనలు శ్రీకృష్ణుని భక్తి గీతాలతో ఈ ప్రాంతం మారు మోగింది. సమీపములోనే గంగా, సోన్, అంతర్వాహినిగా సరస్వతీ నది తో త్రివేణి సంగమము గా ప్రసిద్ధి పొందిన గంగా నదిలో భక్తులు నిత్యం పవిత్ర స్థానాన్ని ఆచరించారు. అత్యంత చలి ప్రదేశమైన ఈ ప్రాంతంలో ఇక్కడి వాతావరణం తట్టుకొని సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన భక్తులు భాగవత సప్తాహములో వాసుదేవ నామస్మరణతో తరించారు.

# కేంద్ర లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా కార్మికుల పోరాటం

**~ కార్పొరేట్ అనుకూల విధానాలు వెనక్కి తీసుకోవాలని డిమాండ్**

చింతపల్లి ఫిబ్రవరి 12 : జనసముద్రం న్యూస్ ప్రతినిధి




ఉద్యోగ భద్రతను దెబ్బతీసే లేబర్ కోడ్లను తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహించిన సార్వత్రిక సమ్మెలో భాగంగా చింతపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం ముందు అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, కార్మిక సంఘాల నాయకులు సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్మిక సంఘాల నాయకులు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ చేసి నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయమని పేర్కొన్నారు. ఈ లేబర్ కోడ్ల అమలుతో కార్మిక సంఘాల బలం తగ్గించి, కార్పొరేట్ సంస్థలకు అనుకూల పరిస్థితులు సృష్టించే ప్రయత్నమని విమర్శించారు. ఈ కోడ్ల వల్ల ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ, పెన్షన్, ప్రసూతి ప్రయోజనాలు వంటి హక్కులు బలహీనపడే ప్రమాదం ఉందని తెలిపారు. అసంఘటిత రంగ కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, అంగన్వాడీ, ఆశా, మధ్యాహ్న భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్ పథకాలలో పనిచేస్తున్న వారిని సరైన కార్మికులుగా గుర్తించలేదని ఆందోళన వ్యక్తం చేశారు. లేబర్ కోడ్స్ అమలుతో పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లకు లాభం చేకూరేలా మార్గం సుగమమవుతుందని, కార్మిక వర్గాన్ని బలహీనపరచే విధానాలని వారు విమర్శించారు. లేబర్ కోడ్లు రద్దయ్యే వరకు ఐక్యంగా పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి, జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమోజు మల్లయ్య, సీపీఐ మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు, సీపీఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సీపీఎం మండల కార్యదర్శి ఉడుగుండట్ల రాములు, సహాయ కార్యదర్శి ఉజ్జిని అంజల్ రావు, యాచారం శ్రీశైలం, సీత యాదయ్య, ఏఐఎస్ఎఫ్ నాయకులు షేక్ శంశోద్దిన్, వట్టేపు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, వ్యవసాయ మార్కెట్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు

# మంచిర్యాల జిల్లా స్థాయి సి. ఎం ,కప్ ఆటల పోటీలు ప్రారంభం,

**~మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12, 2026:





సి. ఎం కప్ - 2026 లో భాగంగా మంచిర్యాల జిల్లాస్థాయి ఆటల పోటీలు నిర్వహించడం జరిగిందని, మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో మంచిర్యాల జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య, జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు చాతరాజుల దుర్గాప్రసాద్, అధికారులు, క్రీడాకారులతో కలిసి పోటీలను ప్రారంభించారు. ఈ జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సి .ఎం, కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తిచేసుకుని మంచిర్యాల జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు మంచిర్యాల జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, క్యారమ్స్, చెస్, పికిల్ బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్, యోగా, టైక్వాండో, సెపక్ తక్రా, ఇతర క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జైపూర్ మండల విద్యాధికారి శ్రీనివాస్, డి సి బి ఈ ఇంచార్జ్ మహేశ్వర్ రెడ్డి, మంచిర్యాల జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి రమేశ్, జిల్లా ఎస్జిఎఫ్ కార్యదర్శి ఎండి.యాకూబ్, ఖేలో ఇండియా బాక్సింగ్ కోచ్ రాజేష్, వ్యాయమ విద్య ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు రేణి రాజయ్య, కె.రామ్మోహన్ రావు, సూర సుదర్శన్, సిరంగి గోపాల్, బండి రవి, గాజుల శ్రీనివాస్, బెల్లం శ్రీనివాస్, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్. శ్రీనివాస్ రెడ్డి, విఠల్, సంతోష్, విజయ్, నందం శ్రీనివాస్, కె.జ్యోతి, సాగర్, రోజి వరకుమారి, ఎ.వరలక్ష్మి, గుమాస వరలక్ష్మి, దాసరి మల్లేష్, సాగర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# 4లేబర్ కోడ్ ల రద్దె కార్మికుల ప్రధాన లక్ష్యం. టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అలవాల రవికుమార్




భారతదేశంలో 30 కోట్లకు పైగా శ్రామికులు పాల్గొంటున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వేతనాల కోసమే కాకుండా దేశాన్ని రక్షించేందుకు జరుగుతున్న పోరాటమని టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి తెలిపారు.హుజూర్ నగర్ పరిశ్రమ ప్రాంతంలో నిర్వహించిన సమ్మె కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం కార్మికులు, రైస్ మిల్ కార్మికులు, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు. సమ్మెలో పాల్గొన్న కార్మికులను ఉద్దేశించి రోషపతి మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్ లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

లేబర్ కోడ్లపై ఆందోళనఅనేక దశాబ్దాల పోరాటంతో సాధించిన 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్లుగా మార్చి పెట్టుబడిదారులకు అనుకూలంగా తీర్చిదిద్దారని ఆరోపించారు.గతంలో సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 12 గంటలకు పెంచే ప్రయత్నం జరుగుతోందని,కార్మికులకు దక్కాల్సిన హక్కులు హరించబడుతున్నాయని,ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలు అమలు చేస్తోందని విమర్శించారు.విస్తృత స్థాయి పాల్గొనడందేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు, స్కీమ్ వర్కర్లు, మున్సిపాలిటీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, పరిశ్రమ ప్రాంతాల కార్మికులు, సిమెంట్ పరిశ్రమ, బ్యాంకు ఉద్యోగులు తదితర అనేక రంగాల వారు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్టిసి నాయకులు విండిపోయిన వెంకన్న యాదవ్, చిత్తూరు నాగమ్మ, స్వరూప, మంగమ్మ, నాగేంద్రమ్మ, లక్ష్మి, రాము, నాగరాజు, రజిత, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి,

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,**

జన సముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి సిరిపురం మధుకర్ ఫిబ్రవరి 12, 2026:






యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఆర్ - సెటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో ఏర్పాటుచేసిన శిక్షణ సంస్థను జోనల్ కార్యాలయం చీఫ్ జనరల్ మేనేజర్ ఎం. రవీంద్రబాబు, కరీంనగర్ రీజనల్ హెడ్ అపర్ణరెడ్డి, ఆర్ - సెటి సంచాలకులు ఆశిష్ వార్లే, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి లతో కలిసి శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మంచిర్యాల ప్రాంతంలో నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణను అందించి ఉపాధి కల్పించే దిశగా అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో భాగంగా సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో టాస్క్ కేంద్రం ద్వారా నిరుద్యోగ యువతకు శిక్షణ అందించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. అడ్వాన్సుడ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా వృత్తి శిక్షణ కోర్సులలో నిరుద్యోగ యువతకు నైపుణ్యత కల్పించడం జరుగుతుందని, రోబోటిక్, మిషనరీస్, ఎలక్ట్రికల్ ఇతర కోర్సులలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకొని యువత స్వయం ఉపాధి పొందాలని, శిక్షణలో నేర్చుకున్న అంశాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. యువతకి ఉపాధి కల్పించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని తెలిపారు. అనంతరం ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం ద్వారా లబ్ధిదారులకు 2 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తపాలా శాఖ ఆధ్వర్యంలో తపాలా పొదుపు పథకాలపై అవగాహనకు ఇంటింటి పర్యటన

చింతపల్లి ఫిబ్రవరి 12 :జనసముద్రంన్యూస్ ప్రతినిధి






చింతపల్లి మండలం మల్లారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి భారత ప్రభుత్వం తపాలా శాఖ ఆధ్వర్యంలో అమలవుతున్న వివిధ పొదుపు పథకాలపై గ్రామస్తులలో అవగాహన కార్యక్రమాన్ని గురువారం తపాలా శాఖ అధికారులతో కలిసి ఇంటింటి పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామస్తులకు గ్రామీణ తపాలా జీవిత బీమా , సుకన్య సమృద్ధి యోజన , పోస్టాఫీస్ సేవింగ్స్ పథకాలు తదితర ప్రభుత్వ పథకాల వివరాలు తెలియజేశారు. చిన్న మొత్తాల పొదుపుతో భవిష్యత్తులో స్థిరమైన లాభాలు పొందవచ్చని, ముఖ్యంగా బాలికల విద్యా--వివాహ భద్రత కోసం సుకన్య సమృద్ధి యోజన ఎంతో ప్రయోజనకరమని వివరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్ల సుమిత రఘుమారెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థిక భద్రత సాధించాలని సూచించారు. గ్రామ అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమం కోసం ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖ అధికారులు, గ్రామ సెక్రటరీ, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు మరియు యువత పాల్గొన్నారు.

# బోనకల్ లో కార్మికుల సమ్మె కు మద్దతుగా సిఐటియు, ఏఐఏడబ్ల్యూ యు ఆధ్వర్యంలో ర్యాలీ

బోనకల్, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, గురువారం ఫిబ్రవరి 12:-




కార్మికులు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బోనకల్ లో సిఐటియు, ఏఐఏడబ్ల్యూ యు ఆధ్వర్యంలో కార్మిక సంఘం కూలి సంఘం నాయకులు ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక, రైతు వ్యతిరేక, వ్యవసాయ కూలీల వ్యతిరేక చట్టాలను వ్యతిరేకిస్తూ, నూతన విద్యుత్ సవరణ చట్టాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నారు. కార్యక్రమంలో కార్మిక సంఘాలు కూలి సంఘాలు , సిఐటి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# ‘క’ దర్శకులతో సాయితేజ్

రెండేళ్లుగా ‘సంబరాల ఏటిగట్టు’ సినిమాతోనే ప్రయాణం చేస్తున్నారు కథానాయకుడు సాయిదుర్గాతేజ్. భారీ స్థాయిలో రూపొందుతున్న ఆ చిత్రం తుదిదశకు చేరుకోవడంతో, ఇప్పుడు ఆయన కొత్త సినిమాని ఆరంభించడానికి సిద్ధమయ్యారు. ‘క’ సినిమాతో విజయాన్ని అందుకున్న దర్శకద్వయం సుజిత్, సందీప్ చెప్పిన కథకు సాయిదుర్గా తేజ్ పచ్చజెండా ఊపారు. ఈ కలయికలో సినిమా ఉగాది రోజున ప్రారంభం కానున్నట్టు సమాచారం. ‘మన శంకరవరప్రసాద్‌గారు’తో విజయాన్ని అందుకున్న షైన్ స్క్రీన్స్ సంస్థ ఈ చిత్రాన్ని నిర్మించనుంది.

# అరుదైన సినిమా ‘మృత్యుంజయ్’



“పాటలు లేకుండా, కథానాయికలు లేకుండా, హాస్యం లేకుండా నిజాయతీగా రూపొందే థ్రిల్లర్ సినిమాలు తెలుగులో అరుదు. అలాంటి ఓ అరుదైన సినిమానే మా ‘మృత్యుంజయ్’. ఇందులో నా నటన కూడా కొత్తగా ఉంటుంది” అన్నారు శ్రీవిష్ణు. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రమిది. రెబా మోనికా జాన్ ముఖ్యభూమిక పోషించారు. హుసేన్ షా కిరణ్ దర్శకత్వం వహించారు. సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా బుధవారం టీజర్‌ని ప్రముఖ దర్శకుడు రాజమౌళి విడుదల చేశారు.



# నిక్ నాకు ఎప్పుడూ ప్రేరణే..

## ట్రోల్స్‌కు ప్రియాంక చోప్రా స్ట్రాంగ్ రిప్లై!

బాలీవుడ్ నుండి హాలీవుడ్ వరకు తన నటన, అభినయంతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న నటి ప్రియాకం చోప్రా. వరుస ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉన్న ఈ ముద్దుగుమ్మ... తన వ్యక్తిగత జీవితాన్ని, వృత్తిపరమైన బాధ్యతలను బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ఎస్ ఎస్ రాజమౌళి దర్శకత్వంతో సూపర్ స్టార్ మహేష్ బాబుతో కలిసి రూపుదిద్దుకుంటున్న ప్రతిష్టాత్మక చిత్రం ‘వారణాసి’లో ప్రియాంక చోప్రా నటిస్తుంది. తాజాగా ఈ బ్యూటీ తన వ్యక్తిగతం జీవితంపై వస్తున్న ట్రోల్స్ కు గట్టిగా కౌంటర్ ఇచ్చిపడేసింది.

నిక్ జోనాస్ తో పెళ్లి అయ్యి ఎనిమిదేళ్లు పూర్తైన సందర్భంగా తమ వివాహంపై వచ్చిన ట్రోల్స్ ను లెక్క చేయుబోనని నటి ప్రియాంక చోప్రా స్పష్టంచేసింది. 2018లో వెళ్లి జరిగినప్పటి నుంచి వయసు తేడా. వేర్వేరు దేశాలు, వేర్వేరు మతాలు అనే కారణాలతో తమ సంబంధంపై చాలామంది మాట్లాడారని ఆవేదన వ్యక్తం చేసింది. మొదట్లో ఆ మాటలు తనకు చాలా బాధ పెట్టాయని, కానీ ఇప్పుడు వాటిని పట్టించుకోవడం మానేశానని చెప్పుకొచ్చింది. “ఇప్పటికీ మా పెళ్లి చెడిపోతుందని ఎదురు చూస్తే..? ఆది వాళ్ల ఇష్టం. నేను ఇక దానిపై ఆలోచించను అని స్పష్టం చేశారు.


### నిక్ తనకు ప్రతిరోజూ ప్రేరణే..

తాను, నిక్ ఇద్దరం బయట మాటలకన్నా ఒకరినొకరు నమ్ముకున్నామని ప్రియాంక తెలిపారు. నిక్ లో ఉన్న నిజాయితీ, సూటితనం తనకు చాలా ఇష్టమని చెప్పారు. చిన్న పయసులోనే కెరీర్ మొదలుపెట్టిన నిక్ స్వభావం తనకు ప్రతిరోజూ ప్రేరణనిస్తుందని అన్నారు. ఆరు నెలల్లోనే పెళ్లి నిర్ణయం తీసుకోవడం తనకే ఆశ్చర్యంగా అనిపించిందని ప్రియాంక వెల్లడించింది. రాజస్థాన్ లో 2018లో పెళ్లి చేసుకున్న ఈ జంటకు 2022లో కుమార్తె మాల్టీ మేరీ చోప్రా జోనాస్ జన్మించింది. ప్రస్తుతం ప్రియాంక వారణాసి తెలుగు సినిమాతో పాటు సిటాడెల్ సీజన్-2, ది బన్, హెడ్స్ ఆఫ్ స్టేట్ వంటి పలు ప్రాజెక్టుల్లో నటిస్తోంది.

# వెంకీ అట్లూరితో నాని మూవీకి ప్లాన్





స్టార్ కథానాయకుడు నాని ప్రస్తుతం వరుస హిట్లతో జోష్ మీద ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం ది ప్యారడైజ్ సినిమాతో బిజీగా ఉన్న నాని ఆ తర్వాత సుజిత్ దర్శకత్వంలో ఒక సినిమా చేయబోతున్నాడు. అయితే ఈ రెండు చిత్రాలు కాకుండా మరో క్రేజీ దర్శకుడితో నాని చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ’సార్’, ’లక్కీ భాస్కర్’ వంటి వైవిధ్యమైన చిత్రాలతో వరుస విజయాలు అందుకున్న దర్శకుడు వెంకీ అట్లూరితో నాని సినిమా చేస్తున్నట్లు తెలుస్తుంది. ఈ చిత్రాన్ని టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ అత్యంత భారీ బ్జడెట్‌తో నిర్మించబోతున్నాడు. ’జెర్సీ’ వంటి నేషనల్ అవార్డ్ విన్నింగ్ సినిమా తర్వాత నాని ? సితార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో సినీ వర్గాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఈ ప్రాజెక్ట్ గురించి మరిన్ని వివరాలు త్వరలోనే చిత్రబృందం వెల్లడించనుంది. ప్రస్తుతం నాని శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో ’ది ప్యారడైజ్’ షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఈ చిత్రం మార్చి 26, 2026న విడుదలయ్యే అవకాశం ఉంది. దీని తర్వాత సుజీత్ దర్శకత్వంలో మరో సినిమా చేయనున్నారు. మరోవైపు వెంకీ అట్లూరి ప్రస్తుతం సూర్య హీరోగా ’విశ్వనాథన్ అండ్ సన్స్’చిత్రాన్ని పూర్తి చేసే పనిలో ఉన్నారు. ఈ కమిట్‌మెంట్లు అన్నీ పూర్తయిన తర్వాత, 2026 ద్వితీయార్థంలో నాని ? వెంకీ అట్లూరి ప్రాజెక్ట్ రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.



# శక్తిమంతమైన కథలో?

‘టాక్సిక్’ చిత్రంలో నదియాగా ప్రేక్షకుల్ని అలరించడానికి సన్నద్ధమవుతోంది అందాల తార కియారా అద్వాణీ. ప్రస్తుతం మాతృత్వపు దశను ఆస్వాదిస్తున్న ఈమె.. ఇప్పుడు ఓ కొత్త చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. “బరేలీ కీ బర్ఫీ’, ‘పంగా’ లాంటి హిట్ చిత్రాలను రూపొందించిన దర్శకురాలు అశ్వినీ అయ్యర్ తివారీతో ఓ ప్రాజెక్టు కోసం చేతులు కలిపిందట కియారా. “ఇప్పుడు రాబోయే ప్రాజెక్టు ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ దశలో ఉంది. ఇప్పటికే దీని గురించి కియారా, దర్శకురాలి మధ్య చర్చలు పూర్తయ్యాయి. ఈ చిత్రాన్ని శక్తిమంతమైన మహిళా ప్రాధాన్య కథగా తీర్చిదిద్దనున్నారు. కియారా ‘టాక్సిక్’ చిత్ర షూటింగ్‌ను పూర్తి చేసిన తర్వాత ఈ సినిమా చిత్రీకరణ ప్రారంభించాలని చిత్రబృందం సన్నాహాలు చేస్తుంది. త్వరలో ఈ ప్రాజెక్టు గురించి అధికారిక ప్రకటన వెలువడే అవకాశాలున్నాయ”ని కియారా సన్నిహిత వర్గాలు తెలిపాయి.

# అప్పలసూరిగా జగపతిబాబు




ఒకప్పటి ఫ్యామిలీ హీరో, ప్రస్తుతం స్టార్ క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా దూసుకుపోతున్న జగపతి బాబు తాజాగా తన లుక్‌తో అందరినీ ఆశ్చర్యానికి గురిచేశారు. రామ్ చరణ్ హీరోగా తెరకెక్కుతున్న ’పెద్ది’ సినిమా కోసం ఆయన పూర్తిగా మారిపోయిన కొత్త రూపం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ ఫోటోను చూసిన నెటిజన్లు ఇతను జగపతి బాబా అంటున్నారు. ఈ చిత్రంలో జగపతి బాబు ’అప్పల సూరి’ అనే కీలక పాత్రలో నటిస్తున్నట్లు ఇప్పటికే చిత్రబృందం ప్రకటించింది. ఆ పాత్ర కోసం ఆయన బాగా బరువు తగ్గి, వయసు ముదిరిన వ్యక్తిలా కనిపించేలా ప్రత్యేక మేకోవర్ తీసుకున్నట్టు తెలుస్తోంది. తాజాగా విడుదలైన సెట్స్ ఫోటోలో దర్శకుడు బుచ్చిబాబుతో మాట్లాడుతున్న జగపతి బాబు రూపం చూసి అభిమానులు షాక్ అవుతున్నారు. ఏ కోణంలో చూసినా ఆయన గుర్తుపట్టలేనంతగా మారిపోయారని పలువురు అభిప్రాయపడుతున్నారు. జగపతి బాబు బర్త్ డే సందర్భంగా ఈ పిక్ రిలీజ్ చేశారు మేకర్స్. గతంలో కూడా జగ్గూ భాయ్‌కి సంబంధించిన పిక్ ఒకటి షేర్ చేయగా, అది కూడా నెట్టింట వైరల్ అయింది. ఇక జగపతి బాబు గతంలో కూడా పాత్ర కోసం తన లుక్‌ను పూర్తిగా మార్చుకున్న సందర్భాలు ఉన్నాయి. అయితే ఈసారి ’పెద్ది’ కోసం తీసుకున్న మేకోవర్ మాత్రం మరింత విభిన్నంగా ఉండటంతో సినిమాపై ఆసక్తి పెరిగింది. ఒకప్పుడు హీరోగా మెప్పించిన ఆయన, తర్వాత విలన్ మరియు క్యారెక్టర్ ఆర్టిస్ట్‌గా కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించి వరుస విజయాలతో తన ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్నారు. ఇక రామ్ చరణ్ - జగపతి బాబు కాంబినేషన్ ఇప్పటికే ’రంగస్థలం’ చిత్రంలో ప్రేక్షకులను ఆకట్టుకున్న విషయం తెలిసిందే. మరోసారి ఈ జోడీ ’పెద్ది’లో కనిపించబోతుండటంతో అభిమానుల్లో అంచనాలు మరింత పెరిగాయి. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదలకు సిద్ధమవుతుండగా, జగపతి బాబు పోషిస్తున్న పాత్ర ఎలా ఉండబోతుందో తెలుసుకోవాలనే ఉత్సుకత సినీ ప్రియుల్లో నెలకొంది. మొత్తానికి, ’పెద్ది’ కోసం జగపతి బాబు చేసిన ఈ భారీ మేకోవర్ ఇప్పుడు టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది.



## ఒంటిమిట్టలో రోడ్డు ప్రమాదం -ఒకరికి గాయాలు

**ఒంటిమిట్ట, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 12:**

ఒంటిమిట్ట కోదండ రామాలయం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సాయి కృష్ణ (21) కు తీవ్ర గాయాలయ్యాయి. గంగ పేరూరు కు చెందిన సాయి కృష్ణ బైక్ లో కడప వెళుతుండగా రామాలయం వద్ద కడప చెన్నై జాతీయ రహదారి దాటే క్రమంలో కడప నుంచి వస్తున్న కారు ఢీకొనింది.

ఈ ప్రమాదంలో సాయి కృష్ణ కుడి కాలికి గాయమైంది. స్థానికులు అక్కడి చేరుకొని చికిత్స నిమిత్తం అతడిని 108 లో కడప రిమ్స్ కు తరలించారు.

## బ్రిస్క్ వాక్ పోటీల్లో జాతీయ స్థాయిలో రెండో స్థానం సాధించిన డి.రామకృష్ణ ను సత్కరించిన వకీల్ సాబ్ బాబూరావు

**జనసముద్రంన్యూస్, వెల్దుర్తి, మాచర్ల, ఫిబ్రవరి 12;**



జనవరి 29వ తేదీన కేరళ రాష్ట్రంలోని త్రివేంద్రంలో జరిగిన జాతీయస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ లో బ్రిస్క్ వాక్ లో జాతీయ స్థాయిలో రెండవ స్థానం సాధించిన పలనాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని మండాది గ్రామానికి చెందిన యువకుడు దుబ్బల రామకృష్ణ ని మాచర్ల పట్టణ జనసేన నేత, వకీల్ సాబ్ బత్తుల బాబూరావు సార్ మాచర్ల పట్టణం లోని తన కార్యాలయంలో ఘనంగా సత్కరించారు.

జాతీయ స్థాయిలో జరిగిన మాస్టర్ బ్రిస్క్ వాక్ లో భారతదేశ స్థాయిలో రెండవ స్థానంలో విజయం సాధించిన రామకృష్ణ ని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మార్చి 8న పంజాబ్ లో జరిగే 42 కిలో వమీటర్ల మారతాన్ రేసులో కూడా పాల్గొని విజయం సాధించాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా అంతర్జాతీయ స్థాయిలో సింగపూర్లో జరగనున్న డిస్క్ వాక్ పోటీలో కూడా పాల్గొని భారతదేశం యొక్క ప్రతిష్టను పెంపొందించే విధంగా ప్రతిభ కనబరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేత పోకూరి కాశీపతి, జనసేన కార్యకర్తలు బత్తుల శివ, బత్తుల హనుమంతరావు, కొమ్ము రాజు, రాము మరియు పాత్రికేయ మిత్రులు పాల్గొన్నారు.

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక అరాచక విధానాల్ని తిప్పికొడదాం : ఏఐటియుసి రాష్ట్ర నాయకులు పి. నాగాంజనేయులు పిలుపు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, ఫిబ్రవరి 12;**

కార్మిక సంఘాలు, రైతు సంఘాలు ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరిగింది. దీనిలో భాగంగా పల్నాడు జిల్లా నర్సరావుపేట పట్టణంలోని బస్టాండ్ దగ్గర నుండి గాంధీ పార్క్ వరకు భారీ ఎత్తున కార్మికులు, రైతులు నాయకులు పాల్గొని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ సమ్మెకు అనేక ఉద్యోగ ఉపాధ్యాయ, కార్మిక, రైతాంగ నాయకులు పాల్గొని పెద్ద ఎత్తున నిరసన తెలియజేశారు.

వారితో పాటు ఎన్జీవోస్ అసోసియేషన్ నాయకులు పాల్గొని మద్దతు తెలియజేయడం జరిగింది. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు లేబర్ కోర్స్ రద్దు చేయాలని, సమాన పనికి సమాన వేతనం కల్పించాలని, ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు ఇచ్చి పర్మినెంట్ చేయాలని, స్కీం వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు, ఏఐటీయూసీ జిల్లా సీనియర్ నాయకులు ఏ.మారుతి వరప్రసాద్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రాము ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహంకాళి సుబ్బారావు, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మేకపోతుల నాగేశ్వరావు, ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పలపాటి రంగయ్య, ఏఐటియుసి నాయకులు ఎస్.కె చిన్న జాను సైదా, డేవిడ్, జక్రం, రైతు సంఘం నాయకులు సిహెచ్ సత్యనారాయణ రాజు, రోడ్డ అంజిరెడ్డి, నాగేశ్వరావు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు తోట ఆంజనేయులు, ఏఐటీయూసీ నాయకులు అరుణ్, సుబ్బారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, యు.రాజు, రాంబాబు చంద్రపాల్, జానీ, దత్తు వెంకటేశ్వర్లు, కోటి తదితరులు తదితరులు పాల్గొని మాట్లాడటం జరిగింది.

## కేసరపల్లికి కస్టమ్స్ కార్యాలయం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ చొరవ



**గన్నవరం నియోజకవర్గం జనసముద్రం ప్రతినిధి సురేష్**

గన్నవరం నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ కృషితో కేసరపల్లిలో కస్టమ్స్ కార్యాలయాల ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ప్రస్తుతం విజయవాడ, గుంటూరు ప్రాంతాల్లో అద్దె భవనాల్లో కొనసాగుతున్న కస్టమ్స్ ప్రివెంటివ్ కమిషనరేట్, సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీస్ టాక్స్ కార్యాలయాలకు సొంత భవనాలు నిర్మించేందుకు వీలుగా ప్రభుత్వం 3.84 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. కేసరపల్లిలోని సర్వే నంబర్ 29/8లో ఈ భూమిని కేటాయిస్తూ రాష్ట్ర మంత్రివర్గం బుధవారం జరిగిన సమావేశంలో ఆమోదముద్ర వేసింది. ఇక్కడ కేవలం కార్యాలయ భవన సముదాయమే కాకుండా, అధికారులు మరియు సిబ్బంది కోసం నివాస గృహాలను కూడా నిర్మించనున్నారు. ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్ ఈ ప్రాజెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రభుత్వం నుండి అనుమతులు వచ్చేలా చేయడంతో, త్వరలోనే ఈ కార్యాలయాలన్నీ కేసరపల్లిలో కొలువుదీరనున్నాయి.


## నిలిపి ఉంచిన పాత కారులో మృతదేహం కలకలం



**విజయవాడ,జనసముద్రం ప్రతినిధి సురేష్**

విజయవాడ గుణదల రామవరప్పాడు రింగ్ సమీపంలో నిలిపి ఉంచిన ఓ పాత కారులో వ్యక్తి మృతదేహం లభ్యమవ్వడం స్థానికంగా కలకలం రేపింది. రోడ్డు పక్కన చాలా కాలంగా ఉన్న కారు నుంచి దుర్వాసన రావడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న గుణదల పోలీసులు, క్లూస్ టీం సభ్యులు మృతదేహాన్ని బయటకు తీసి దర్యాప్తు ప్రారంభించారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల



**జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 13 :**

పుల్లలచెరువు మండలంలోని కవలకుంట్ల గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి నాయకులు వెలిశాల కోటేశ్వరరావు కుమారుడు దిలీప్ కుమార్ వివాహానికి ఎర్రగొండపాలెం మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్య క్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ఏ.పి.ఎం.డి.సి, పరిసర గ్రామాల సమస్యల పరిష్కార మార్గం జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్



**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఏ.పీ.ఎం.డీ.సీ, ప్రపంచ ప్రసిద్ధి చెందిన ముగ్గు రాళ్ల గనులు ఉన్న మంగంపేట ఏ.పీ.ఎం.డి.సి గనుల గనుల వల్ల ప్రభుత్వము నుండి అందవలసిన మొత్తాన్ని అందించి మాకు న్యాయం చేయండి అంటూ మంగంపేట అగ్రహారం, అరుంధతివాడ హరిజనవాడ ఎస్టి కాలనీ

కుటుంబాలు తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ రాకను పసిగట్టిన ముగ్గురాళ్ళ గనుల చుట్టుపక్క ప్రాంతాల కుటుంబాల బాధితులు మంగంపేట ఏ.పీ .ఎం. డి .సీ కార్యాలయం చేరుకొని కార్యాలయం తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక ధర్బర్ సమావేశంలో ముగ్గురాళ్ల గనుల చుట్టుపక్కల ప్రాంతాల కుటుంబాలకు ప్రభుత్వం నష్టపరిహార రుసుం చెల్లించి అందరిని


ఆదుకునేందుకు వీలైనంత తొందరగా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

ఏపీఎండిసి తిరుపతి జిల్లా కలెక్టర్ ప్రత్యేక సందర్శన దర్బార్ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల కుటుంబాల ప్రజల బాధితుల అదుపు చేయడం ఓబులవారిపల్లె మండలం పోలీస్ అధికారి ఎస్ ఐ డాక్టర్ మహేష్ నాయుడు వారి బృందంతో

చాకచక్యంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా బాధితుల అందరికీ తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ వారిని కలిసి బాధితులు అందరూ వారి వినతులను అందించుటకు వారి ఆవేదనను వినిపించుటకు అందరికీ అవకాశం కల్పించే ఏర్పాటు చేసి విజయవంతంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేక సందర్శన ప్రత్యేక దర్బార్ ప్రత్యేక వినతల స్వీకరణ కు బాధితులు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా చాకచక్యంగా వారి బృందంతో కట్టడి చేసిన మండల పోలీస్ అధికారి ఎస్ ఐ డాక్టర్ మహేష్ నాయుడు రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో అందరూ హాజరై జిల్లా కలెక్టర్ వారి ఆదేశాలతో బాధితులు ఆయా శాఖల తాలూకా అధికారులకు మరియు మండలఅధికారులకుబాధితులతో పాటు వినతులను ఆయా శాఖల ద్వారా న్యాయం చేయుటకు ఆదేశాలు తెలిపారు.

## గవర్నర్ ప్రసంగం 'విజన్ 2047'కు మార్గదర్శకం అసెంబ్లీలో యార్లగడ్డ వెంకట్రావ్

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**



అసెంబ్లీ లో రెండో రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై గన్నవరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ యార్లగడ్డ వెంకట్రావ్ అసెంబ్లీలో కీలక ప్రసంగం చేశారు. గవర్నర్ ప్రసంగం కేవలం ఒక ప్రకటన కాదని, అది 'విజన్ 2047' దిశగా రాష్ట్రం సాగాల్సిన స్పష్టమైన మార్గదర్శకమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వ పాలనలో నెలకొన్న అంధకారం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కిస్తూ, కేవలం 20 నెలల్లోనే రూ.4,498 కోట్ల విద్యుత్ బకాయిలను చెల్లించడంతో పాటు విద్యుత్ ఛార్జీలను తగ్గించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.రాష్ట్రానికి 13.25 లక్షల కోట్ల పెట్టుబడుల ద్వారా 16 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా అడుగులు పడుతున్నాయని వివరించారు. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి వంటి మూడు ప్రధాన అభివృద్ధి కారిడార్ల ద్వారా రాష్ట్ర ప్రగతిని పరుగులు తీయిస్తున్నామని, అమరావతిని శాశ్వత రాజధానిగా పునరుద్ధరించడమే కాకుండా పోలవరం పనులను వేగవంతం చేశామని గుర్తుచేశారు. పారిశ్రామిక రంగంలో 8.74 లక్షల కోట్ల ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, అలాగే ప్రతి నియోజకవర్గంలో ఎం ఎస్ ఎం ఈ పార్కుల ఏర్పాటు జరుగుతోందని తెలిపారు. మెగా డీఎస్సీ ద్వారా 15,941 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ, క్వాంటం వ్యాలీ, ఇూ× మరియు డ్రోన్ స్కిల్ సెంటర్ల ఏర్పాటు భవిష్యత్తు అవసరాలకు నిదర్శనమని వెంకట్రావ్ కొనియాడారు. గతంలో వివాదాస్పదమైన ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్‌ను రద్దు చేసి ప్రజల ఆస్తులకు భరోసా కల్పించామని, శాంతిభద్రతల పరిరక్షణ ద్వారా పెట్టుబడిదారులలో నమ్మకాన్ని పెంచామని ఆయన చెప్పారు. మొత్తానికి ఈ ప్రభుత్వం సంక్షేమంతో పాటు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను సృష్టిస్తూ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతోందని ఆయన తన ప్రసంగంలో స్పష్టం చేశారు. గత ఐదేళ్ల పాలనలోని అనిశ్చితికి తెరదించుతూ, ప్రస్తుత ప్రభుత్వం స్థిరత్వం మరియు అభివృద్ధి లక్ష్యంగా అడుగులు వేస్తోందని గత ప్రభుత్వ హయాంలో ఆడంబరపు ప్రకటనలు తప్ప, ఆచరణలో లోపాలు స్పష్టంగా కనిపించేవని విమర్శించారు. ముఖ్యంగా ఉద్యోగులకు సకాలంలో జీతాలు అందక ఇబ్బంది పడటం, విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సింది పోయి ఉపాధ్యాయులను బోధనేతర పనులకు పరిమితం చేయడం వంటి చర్యలు రాష్ట్ర ప్రగతిని కుంటుపరిచాయని మండిపడ్డారు. గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన 18 మెడికల్ కాలేజీలు నిధుల కొరతతో మధ్యలోనే నిలిచిపోగా, అభివృద్ధి పనుల కంటే సలహాదారుల వ్యవస్థకే వందల కోట్లు ఖర్చు చేయడం విమర్శలకు దారితీసిందని ఎద్దేవా చేశారు. ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టు విషయంలో జరిగిన జాప్యం వల్ల ప్రాజెక్టు వ్యయం రెట్టింపు అయ్యే పరిస్థితి నెలకొందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాజెక్టు ఆలస్యమైతే అయ్యే నష్టాన్ని మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి గుర్తించకపోవడం రాష్ట్రానికి తీరని లోటుగా మారిందన్నారు. అయితే, నేడు పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉందని ప్రభుత్వ నిర్ణయాల్లో స్పష్టత, అమలులో వేగం కనిపిస్తోందని చెప్పుకొచ్చారు. ప్రజల అవసరాలకు తగ్గట్లుగా అభివృద్ధి, ఉపాధి కల్పన మరియు బాధ్యతాయుతమైన పాలనను అందిస్తూ ప్రజల్లో కోల్పోయిన నమ్మకాన్ని ఈ ప్రభుత్వం తిరిగి సంపాదిస్తోందన్నారు. ప్రస్తుత బడ్జెట్ సైతం ఇదే అభివృద్ధి దిశగా రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని ఎమ్మెల్యే యార్లగడ్డ పేర్కొన్నారు.

## కార్మిక కోడ్స్ రద్దు చేయాలి - కార్మిక చట్టాలను అమలు చేయాలని కార్మికుల సమ్మె

**గన్నవరం నియోజకవర్గ జనసముద్రం ప్రతినిధి సురేష్**





కార్మిక హక్కులను హరించే లేబర్ కోడ్స్ రద్దు చేయాలని, కార్మిక వర్గం పోరాడి సాదించుకున్న కార్మిక చట్టాలను కొనసాగించాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కళ్ళం వెంకటేశ్వరరావు అన్నారు. భారత కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మె లో బాగంగా గురువారం గన్నవరం మండల కేంద్రంలో భారీ ప్రదర్శన సభ నిర్వహించారు. తొలుత స్థానిక చింతపల్లి పాపారావు భవనం నుండి వందలాది మంది కార్మికుల తో ప్రారంభం అయిన ప్రదర్శన గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆర్టీసీ బస్టాండ్, రైతు బజారు వరకు వెళ్లి తిరిగి గాంధీ బొమ్మ సెంటర్ నుండి అంబేద్కర్ సెంటర్ మీదగా తహసీల్దార్ కార్యాలయం వద్దకు చేరింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లంపల్లి ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సభలో వెంకటేశ్వరరావు మాట్లాడు తూ దేశంలో మూడవ సారి గద్దె నెక్కిన మోడీ కార్మికుల పై, కర్షకుల పై దాడి చేయడమే పరిపాలనగా కొనసాగిస్తున్నాడని దానిలో భాగమే కార్మిక చట్టాల రద్దు, కార్మిక కోడ్ లు అమలు అని అన్నారు.

ఈ కోడ్ లు అమలులో కి వస్తే కార్మికుల హక్కులు హరించి కార్మికులను కార్పొరేట్ యాజమాన్యానికి బానిసలుగా అప్పగిస్తుందని అన్నారు. ఉపాధి చట్టాన్ని మార్చి గ్రామీణ కర్మికుల ఉసురు తీస్తుందని విమర్శించారు. దేశంలో నేటికీ వ్యవసాయమే ప్రదాన వనరుగా ఉందని, అలాంటి వ్యవసాయం లో నూతన విత్తన చట్టం ద్వారా, అలాగే విధ్యుత్ సవరణ బిల్లులు ద్వారా రైతులను వ్యవసాయం నుండి తొలగించి కార్పోరేట్ సంస్థల కు వ్యవసాయాన్ని కట్టబెట్టే కుట్రలు చేస్తుందని, ఈ విధమైన కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధాలకు నిరసనగా ఈ సమ్మె జరుగుతుంది అని, ఈ సమ్మె ద్వారా కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయడమే సమ్మె ఉద్దేశం అని అన్నారు.

రైతుసంఘం నాయకులు ఎం ఉమా మహేశ్వరరావు మాట్లాడు తూ మోనార్క్ గా వ్యవరించే మోడీ రైతుల పోరాటానికి తలవంచ వలసి వచ్చింది అని ఆ నాటి రైతు పోరాట స్ఫూర్తితో కార్మిక, కర్షకులు అందరు సమిష్టి పోరాటమే సమస్యల పరిష్కారానికి మార్గం అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ బాధ్యులు పిల్లి మహేశ్వరరావు (మహేష్) మాట్లాడు తూ ప్రజా సమస్య లను ప్రభుత్వానికి, ప్రభుత్వ సందేశాన్ని ప్రజలకు చేరవేస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధి లా పని చేసే పాత్రికేయులకు రక్షణ లేకుండా పోతుంది అని, కనీస అవసరాలు అయిన నివేశన స్థలాలు, కుటుంబ ఆరోగ్య పరిరక్షణ కు కుటుంబ ఆరోగ్య కార్డు లు, ప్రైవేట్ విద్యా సంస్థల లో విద్యకు రాయితీ లాంటి కనీస సౌకర్యాలు కూడా అందక సాగ లేక సాగుతున్న జీవితాలకు పరిష్కారం చూపాలని, కీలక మైన అక్రిడేషన్ ను వాయిదాలు లేకుండా పరిష్కారం చేయాలని కోరుకుంటూ నేటి కార్మిక వర్గ సమ్మె కు ఎపి వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ గా పూర్తి మద్దతు నిస్తున్నామని, మా పోరాటానికి మీ అందరు సహకరించాలని కోరారు, కాట్రగడ్డ రామచంద్ర జోషి మాట్లాడారు.

ఈ కార్యక్రమం లో బిల్డింగ్ వర్కర్స్, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజన పథకం, విఓఎలు, గ్రామ పంచాయతీ, మఠా, సివిల్ సప్లై,తీ రిక్షా, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు మరియదాసు,నాగలక్ష్మి, స్వాతి, భవాని,

వీరమ్మ,సమ్మక్క, లలితకుమారి,పద్మ, గణేష్, చిన రాజు, శ్రీనివాస్, వీరంకి శ్రీనివాస్, ఓ శివ శంకర్, ఆవుటపల్లి సాంబయ్య, నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

సూరంపల్లి పారిశ్రామిక కేంద్రంలో పరిశ్రమలు అన్నీ మూత పడగా పెద్ద సంఖ్యలో కార్మికులు మోటార్‌సైకిల్ ర్యాలీ నిర్వహించారు.

ఈ కార్యక్రమం లో బెజవాడ తాతబ్బాయి, కె ఏసుదాసు,బి కొండలు, నాగరాజు, రమేష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులు సాధించి తీరుతాం కొయ్యలగూడెం మెయిన్ సెంటర్ లో రాస్తారోకో చేస్తున్న కార్మిక సంఘాలు.

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 12,**





ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలంలో కార్మికుల హక్కులను కాలరాస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మొండి వైఖరి వీడనడాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె సందర్భంగా మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొయ్యలగూడెం పట్టణంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద నుండి ప్రధాన సెంటర్ వరకు ర్యాలీగా బయలుదేరి , జాతీయ రహదారిపై వినాయకుని ఆలయం వద్ద మానవహారం చేపట్టి రాస్తారోకో నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆంజనేయరాజు మాట్లాడుతూ నాలుగు కార్మిక కోడ్ లు , ఉపాధి హామీ చట్టం పేరు మార్పు, వంటి ప్రజా వ్యతిరేక విధానాలను అమలులోకి తీసుకువస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ మొండి వైఖరిని విడనాడాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల సహాయక కార్యదర్శి లక్క లక్ష్మణరావు, పట్టణ కార్యదర్శి ఎస్కే బాజీ, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు చింతలపూడి దుర్గారావు, ఏఐటీయూసీ నాయకులు పులపాకుల దుర్గారావు, మట్ట రామకృష్ణ, వెలగల నాని, పండు, బొబ్బర నవీన్, వెలగల రామారావు, ముప్పిడి గంగాధర్, చిన్నారి, అయినపర్తి మహేష్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి శుక్లబోయిన రాంబాబు, సిపిఐ ఎం ఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ నాయకులు సద్గురు, గురిగుంట్ల ప్రసాద్ రెడ్డి, గర్సికూటి లక్ష్మీనారాయణ, ఏఐకేఎంఎస్ నాయకులు కె. ముక్కారెడ్డి, మడి శ్రీరాములు, కొటారి వెంకటేష్, ఐఎఫ్టియు ముఠా కార్మిక సంఘం నాయకులు కే రాజేష్, అంగన్వాడి వర్కర్, ఆశ వర్కర్లు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ అధినేతను కలిసిన రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:12**

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సత్తి సుబ్బిరెడ్డి తన సతీమణి సత్తి అచ్చియ్యమ్మతో కలిసి గురువారం తాడేపల్లిలో పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని కలిశారు.

ఈ సందర్భంగా అనపర్తి నియోజకవర్గం మరియు విశాఖపట్నం జిల్లాల్లో పార్టీ పరిస్థితులపై జగన్మోహన్ రెడ్డి ఆరా తీశారు. పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై చర్చించినట్లు సమాచారం. రాష్ట్రంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చినట్లు సత్తి సుబ్బిరెడ్డి తెలిపారు.

రాష్ట్రంలో మరోసారి ప్రజా సంక్షేమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం మనందరి బాధ్యత అని, వచ్చే ప్రభుత్వంలో కార్యకర్తలకు ప్రాధాన్యత కల్పిస్తామని జగన్మోహన్ రెడ్డి స్పష్టం చేసినట్లు చెప్పారు.

ఈ భేటీ రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

## రైతు విశిష్ట గుర్తింపు నమోదు తప్పనిసరి

**అర్ధవీడు, ఫిబ్రవరి 12 (జనసముద్రం న్యూస్)**



అర్ధవీడు మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి 1580 మంది రైతులు రైతు విశిష్ట గుర్తింపు నమోదు చేసుకోలేదని వ్యవసాయ అధికారులు తెలిపారు. పీఎం కిసాన్ పథకం కింద ఫిబ్రవరి నెలలో జమ కానున్న 22వ విడత రూ.2000 నగదు పొందాలంటే ఈ నమోదు తప్పనిసరి అని స్పష్టం చేశారు.

అదేవిధంగా 2026 ఖరీఫ్ సీజన్ నుండి పంట నమోదు, క్రాప్ ఇన్సూరెన్స్, వ్యవసాయ యాంత్రీకరణ, పంట నష్టం నమోదు తదితర పథకాల లబ్ధి కోసం రైతు విశిష్ట గుర్తింపు నంబర్ అవసరమని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ నంబర్ లేకుంటే యూరియా సరఫరా కూడా కష్టమయ్యే పరిస్థితి తలెత్తవచ్చని హెచ్చరించారు.

ఇంకా నమోదు చేసుకోని రైతులు వెంటనే గ్రామ వ్యవసాయ అధికారులను సంప్రదించి నమోదు పూర్తి చేసుకోవాలని సూచించారు.





## మహాశివరాత్రి మహోత్సవం

**ఒంటిమిట్,జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి12:**

శ్రీ కొండ మల్లేశ్వర స్వామి దేవస్థానమునందు మహాశివరాత్రి మహోత్సవాలు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు .గుడి కొన్ని వేల సంవత్సరాలు చరిత్ర కలిగిందని ఇక్కడ గోవిందా అంటే వర్షాలు పడతాయని ఇక్కడ ప్రజలు చెబుతూ ఉంటారు. ఈ దేవాలయం త్రేతాయుగం నుంచి ఉన్నదని మా పెద్దలు చెప్తూ వస్తున్నారు రెండు నంది విగ్రహాలు ఉన్నాయి. కార్తీక మాసంలో ఉత్సవాలు జరిపించటం జరిపిస్తూ ఉన్నాము అని చెప్పారు

మహాశివరాత్రి పర్వదినాన పురస్కరించుకొని గుంటి గాడి పల్లె గ్రామంలో శ్రీ కొండమల్లేశ్వర స్వామికి పూజలు నిర్వహిస్తామని భక్తాదులకు విజ్ఞప్తి చేయుచున్నామని చెప్పారు. 15 వతేదీన ఆదివారం ఉదయం స్వామివారికి పంచామృతం అభిషేకం మధ్యాహ్నం అన్న ప్రసాదం సాయంత్రం సాంస్కృతి కార్యక్రమాలు పందరి భజనలు సాయంత్రం 7 గంటలకు శివపార్వతుల కళ్యాణం ఊరేగింపు రాత్రి 12 గంటలకు లింగోద్భవ పూజ ఉంటుందని భక్తులందరూ పాల్గొని కార్యక్రమాలలో కుటుంబ సమేతంగా కలిసి రావలసిందిగా కార్య నిర్వాహకులు తెలిపారు

## మాచర్లలో మార్చి 14న జరుగనున్న జాతీయ లోక్ అదాలత్: జూనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస కళ్యాణ్




**జనసముద్రంన్యూస్, మాచర్ల, ఫిబ్రవరి 12:**

మండల న్యాయ సేవా కమిటీ మాచర్ల ఆధ్వర్యంలో ఫిబ్రవరి 12 గురువారం పోలీసు అధికారులతో 14.3.2026 న జరగనున్న జాతీయ లోక్ అదాలత్ లో కేసుల పరిష్కారం నిమిత్తం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల న్యాయ సేవా కమిటీ ఛైర్మన్ అయిన ప్రధాన సివిల్ జడ్జి శ్రీనివాస్ కళ్యాణ్ మాట్లాడుతూ..

మార్చి 14 2026 న జరగనున్నటువంటి జాతీయలోక్ అదాలత్లో సాధ్యమైన ఎక్కువ కేసులను పరిష్కారం చేయడానికి పోలీసులు కక్షిదారులతో మాట్లాడి కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయకుమార్, అసిస్టెంట్ గవర్నమెంట్ లీడర్ శ్రీనివాసరావు పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మార్కెట్ యార్డు అభివృద్ధి దిశగా కీలక అడుగు కమిషనర్‌తో భేటీ



**జనసముద్రంన్యూస్:అనపర్తి, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:12**


తూర్పుగోదావరి జిల్లా అనపర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ జుత్తుక సూర్యకుమారి, పాలకవర్గ సభ్యురాలు చిన్నమ్మ గురువారం మార్కెటింగ్ కమిషనర్ విజయ సునీత ఐఏఎస్‌ను కలిసి మార్కెట్ అభివృద్ధి అంశాలపై చర్చించారు.

మార్కెట్ కమిటీ సమగ్రాభివృద్ధి కోసం చేపట్టాల్సిన పలు ప్రణాళికలను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా మార్కెట్ యార్డులో మౌలిక వసతుల మెరుగుదల, కొత్త నిర్మాణ పనుల మంజూరు, సదుపాయాల విస్తరణ వంటి అంశాలపై అనుమతులు ఇవ్వాలని కోరారు.

రైతులు మరియు వ్యాపారులు ఇబ్బందులు లేకుండా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్‌ను ఆదర్శవంతమైన వ్యవసాయ వాణిజ్య కేంద్రంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో తమ అభ్యర్థనలను వివరించినట్లు తెలిపారు.

## మెల్లూరులో కొమ్మన సత్తెమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దంపతులు

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:12**



తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం మెల్లూరు గ్రామంలో ఘనంగా నిర్వహించిన కొమ్మన సత్తెమ్మ తల్లి అమ్మవారి జాతర మహోత్సవంలో అనపర్తి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, మాజీ శాసనసభ్యుడు డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి, ఆదిలక్ష్మి దంపతులు బుధవారం మధ్యాహ్నం పాల్గొన్నారు.

జాతర సందర్భంగా అక్కడికి చేరుకున్న పార్టీ నాయకులు, గ్రామస్తులతో కలిసి వారు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో భక్తులతో మమేకమై ఆశీర్వాదాలు పొందారు.


ఈ కార్యక్రమంలో బిక్కవోలు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), గ్రామ కన్వీనర్ సత్యనారాయణ, కొమ్మన ఆనంద్, మాగాపు వెంకన్న, ఆలయ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రసాదంలో మత్తుమందు కలిపి వృద్ధురాలిని మోసం చేసిన మహిళకు 3 సంవత్సరాల జైలు శిక్ష

**జనసముద్రంన్యూస్:బిక్కవోలు, కర్రిదుర్గారెడ్డి, ఫిబ్రవరి:12**

తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం పందలపాక గ్రామానికి చెందిన గొలుగూరి విజయలక్ష్మి భర్త సత్య కుసుమ హరినాధ రెడ్డి ఫిర్యాదు మేరకు నమోదైన కేసులో నిందితురాలికి మూడు సంవత్సరాల జైలు శిక్ష విధిస్తూ రామచంద్రపురం జిల్లా న్యాయస్థానం తీర్పు వెలువరించింది.

వివరాలలోకి వెళ్తేడ 11-05-2023 తేదీన విజయలక్ష్మి అత్త అయిన గొలుగూరి ఆదిలక్ష్మి (75) ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో నడిపల్లి సూర్య చంద్ర చక్ర జగదాంబ అలియాస్ బుజ్జి అలియాస్ బుజ్జమ్మ అక్కడికి వచ్చి ప్రసాదంలో మత్తుమందు కలిపి ఇచ్చింది. ప్రసాదం తీసుకున్న అనంతరం ఆదిలక్ష్మి స్పృహ కోల్పోవడంతో, ఆమె మెడలో ఉన్న



మూడు కాసుల బంగారు గొలుసును దొంగిలించి పరారైంది.

ఈ ఘటనపై విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బిక్కవోలుపోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 109/2023 గా భారతీయ శిక్షాస్మృతి చట్టంలోని 328, 380 మరియు 411 సెక్షన్ల కింద అప్పటి ఎస్సై పి. బుజ్జిబాబు కేసు నమోదు చేశారు.

విచారణలో భాగంగానిందితురాలిని అరెస్టు చేసి రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి రిమాండ్‌పై తరలించారు.

ఈ కేసులో ఫిర్యాదుదారుని తరపున న్యాయవాది కె. సునీల్ కుమార్ వాదనలు వినిపించారు.

అన్ని ఆధారాలు, సాక్ష్యాలను పరిశీలించిన రామచంద్రపురం జిల్లా న్యాయమూర్తి జి. ఆనంది, నిందితురాలైన నడిపల్లి సూర్య చంద్ర చక్ర జగదాంబ,అలియాస్ బుజ్జి అలియాస్ బుజ్జమ్మకు మూడు సంవత్సరాల కారాగార శిక్షతో పాటు 2,000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.


## శ్రీ వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి విరాళం

**జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 12**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి శాశ్వత అన్నదాన ట్రస్ట్ కి గురువారం కొత్తగూడెం వాస్తవ్యులు తొండెపు కన్య కుమారి కుటుంబ సభ్యులు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం సూపర్నెంట్ కే వి . దుర్గ ప్రసాద్ విరాళం బ్రాండును అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.

**శ్రీవారి విమాన గోపుర స్వర్ణమయం పథకానికి విరాళం.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విమాన గోపుర స్వర్ణమయం పథకానికి గురువారం గుడివాడ వాస్తవ్యులు విశ్వనాథ కృష్ణ ప్రశాంత్ దంపతులు రూ. 1,00,000/- ఆలయ కార్యాలయంలో జమ చేశారు. దాతలకి దేవస్థానం ఏఈఓ నటరాజు విరాళం బ్రాండు ను అందజేసి దాత కుటుంబానికి స్వామివారి ప్రత్యేక దర్శనాన్ని కల్పించారు.





## శివరాత్రి ఏర్పాట్లపై సమీక్ష మరియు వంగలపూడి రేవు వద్ద పరిశీలన

**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 12 / జనసముద్రం న్యూస్ :**

సీతానగరం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండల స్థాయి అధికారులతో గురువారం శివరాత్రి ఉత్సవాలపై సమీక్షా సమావేశం ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రెవిన్యూ, వైద్య ఆరోగ్య, పంచాయతీ రాజ్, అగ్నిమాపక, రవాణా శాఖ తదితర శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించి, శివరాత్రికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలవకుండా సిబ్బందితో ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అన్ని శాఖల సమన్వయంతో ముందుకు సాగాలని కోరారు. అనంతరం అదనపు ఎస్పీ చెంచురెడ్డి, నార్త్ జోన్ డీఎస్పీ వై. శ్రీకాంత్ వంగలపూడి వద్ద మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు.

భక్తులు పట్టిసం దైవదర్శనానికి ప్రభుత్వం



అనుమతించిన వంగలపూడి రేవు నుండి మాత్రమే వెళ్లాలని, అనుమతి లేని ఇతర ప్రాంతాల నుండి ప్రయాణించడం క్షేమం కాదని డీఎస్పీ స్పష్టం చేశారు. భక్తుల భద్రత దృష్ట్యా ట్రాక్టర్ డ్రైవర్లకు నిరంతరం బ్రీత్ అనలైజర్ ద్వారా పరీక్షలు నిర్వహిస్తామని అధికారులు హెచ్చరించారు.



కమిటీసభ్యులు, డ్రైవర్లు సమన్వయంతో వ్యవహరించి ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం భారతి, కోరుకొండ సిఐ ఎస్.వి.వి.ఎస్. మూర్తి, సీతానగరం ఎస్ఐ డి. రామ్ కుమార్, ఈఓపిఆర్డి మూర్తి, డాక్టర్ ఏవీకే. చైతన్య, తదితరులు పాల్గొన్నారు.


## సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన అన్నమయ్య జిల్లా కలెక్టర్

## విద్యార్థినుల నేర్చుకునే సామర్థ్యం మరియు పుస్తక పఠనాన్ని స్వయంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్.

**జనసముద్రరం న్యూస్, మదనపల్లి, పుంగనూరు ఫిబ్రవరి 12:**

పుంగనూరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ గురువారం సాయంత్రం ఆకస్మిక తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వసతి గృహంలో ఉండి చదువుకుంటున్న 9 మరియు 10వ తరగతి విద్యార్థినుల పుస్తక పఠనాన్ని మరియు నేర్చుకునే సామర్థ్యాన్ని స్వయంగా పరిశీలించారు. 6వ తరగతి చదువుతున్న బాలికను గణిత శాస్త్రం లోని సమస్యను పరిష్కరించాలని సూచించగా ఆ బాలిక సమస్యను పూర్తిగా పరిష్కరించడాన్ని స్వయంగా పరిశీలించారు. విద్యార్థినులకు కంటి సమస్యలు ఏమైనా ఉన్నాయా అని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం వసతి గృహంలో.. బాలికలకు అందిస్తున్న వసతి సౌకర్యాలు, ఆహార నాణ్యత, పరిశుభ్రత, తాగునీటి సదుపాయం తదితర అంశాలను ఆయన స్వయంగా పరిశీలించారు.



ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహంలో చదువుకుంటున్న బాలికల చదువుకునే సామర్థ్యంపై దృష్టి పెట్టాలని, ఇంగ్లీష్ నేర్చుకునే సామర్థ్యాన్ని పెంచాలని సైన్స్ మరియు గణిత శాస్త్రం పై దృష్టి సారించాలని సంబంధిత ఉపాధ్యాయులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, ముఖ్యంగా బాలికల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని బాత్‌రూములు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, నీటి సరఫరా నిరంతరంగా ఉండేలా చూడాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణం



విద్యార్థినుల ఆరోగ్యానికి, విద్యాభ్యాసానికి ఎంతో కీలకమని ఆయన పేర్కొన్నారు. వసతి గృహంలో అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి, మెనూ ప్రకారంపౌష్టికాహారం అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. విద్యార్థినులు ఎటువంటి అనారోగ్య సమస్యల బారిన పడకుండా తరచుగా ఏఎన్ఎంలు కంటి పరీక్షలు మరియు ఇతర పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సాంఘిక సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు.

## గంగమ్మ భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి

## దేవాదాయ శాఖ ఉప కమిషనర్ పట్టెం గురు ప్రసాద్.

**లక్కిరెడ్డిపల్లి,జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

. అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో ఉండే శ్రీ గంగమ్మ జాతర ఉత్సవాలు ఈనెల 17. 18.19. తేదీల్లో జాతర ఉత్సవాలు జరుగు సందర్భంగా దేవదాయశాఖ కమిషనర్ ఆదేశముల మేరకు ఉత్సవాల ఏర్పాట్లను పరివేక్షించినారు. ఉత్సవాల యందు భక్తులకు త్రాగునీరు, మజ్జిగ, క్యూ లైన్, శానిటేషన్, విఐపి. ఉచిత దర్శనాలు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా శ్రద్ధగా చూచుకొనవలెనని




ఈవోకేశ్రీనివాసులుకుచైర్మన్‌యస్‌వెంకటేశ్వర్లు,దేవస్థాన సిబ్బందిని, ఆదేశించిన్నారు.ఈ కార్యక్రమం లో




పూజారి ఆదిమూలం రెడ్డిశేఖర్, ఆదిమూలం రామచంద్ర, తదితరులు పాల్గొన్నారు



## ఏలూరు ఎమ్మెల్యే కి జన్మదిన శుభాకాంక్షలు

## తెలిపిన కొత్తపల్లి సుబ్బారావు.

**జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా**
**ఫిబ్రవరి 12 ద్వారకాతిరుమల.**

ఏలూరు ఎమ్మెల్యే , ఏలూరు జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బడేటి రాధాకృష్ణయ్య ( చంటి ) పుట్టినరోజు సందర్భంగా గురువారం ఏలూరు క్యాంపు కార్యాలయం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ద్వారకాతిరుమల మండలం తెలుగుదేశంపార్టి నాయకులు కొత్తపల్లి సుబ్బారావు.

# అటవీ అధికారుల నిర్లక్ష్యం -రైతుల ప్రాణాలు హరి

**రైల్వే కోడూరు జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

ఆంధ్రప్రదేశ్ తిరుపతి జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం అటవీ అధికారుల నిర్లక్ష్యం రైతుల ప్రాణాలు హరి అంటున్నాయి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ఉల్లగడ్డ పోడు పంచాయతీ ఉల్లగడ్డ పోడు అరుంధతివాడ రైతులు నాలుగు మాసాల క్రితం నలుగురు పైబడి ఏనుగుల దాడిలో ప్రాణాలు హరి అన్నాయి ఇప్పుడు రెండు రోజులుగా పలు ప్రాంతాలలో ఎలుగుబంట్లు దాడి చేస్తూ రైతులను తీవ్ర గాయాలు పాలు చేస్తున్నాయి ఇదంతాచూస్తూ ఉంటే అటవీ అధికారుల నిర్లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు వాపోతున్నారు

ఇప్పటికైనా అటవీ అధికారులు ఉన్నత స్థాయి అటవీ అధికారులు స్వయంగా సందర్శించి అటవీ ప్రాంతాలకు దగ్గర్లో ఉన్న పంట పొలాలలో రైతులకు కౌన్సిలింగ్ ఇచ్చి గ్రామ సభలు ఏర్పాటు చేసి అటవీ ప్రాంతాల ప్రమాద సూచికలు ఏర్పాటు చేసి వ్యవసాయపు రైతుల ప్రాణాలు కాపాడాలని ప్రజలు వా పోతున్నారు ఓబులు వారి పల్లి మండలం వైకోట గ్రామానికి చెందిన యువకుడు



బీగాల కుమార్ సొంత పొలములో వ్యవసాయ పనులు చేస్తూ ఉండగా ఎరుగుబంటి ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది గమనించిన సమీపంలో స్థానికులు గుర్తించి రైల్వే కోడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు బాలిరెడ్డిపల్లిలో ఎలుగుబంటి దాడి-ఓబులవారిపల్లి మండలం బాలిరెడ్డి పల్లె గ్రామంలో వ్యవసాయ పనుల నిమిత్తం పొలం వద్దకు చేరుకున్న బాలిరెడ్డిపల్లె అమర్నాథరెడ్డి ఎలుగుబంటి దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు

ఓబులవారిపల్లిరైతులపై మండలంలో ఎలుగుబంట్లు దాడి రైల్వే కోడూరు మండలంలో రైతులపై ఏనుగుల దాడి రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులపై పెనగలూరు మండలం కట్టవారిపల్లె రైతులపై అడవి పందులు దాడి పలు ప్రాంతాలలో అడవి పందులు దాడి చేస్తున్నట్లు ప్రజల తెలుపుతున్నారు

రైల్వే కోడూరు నియోజకవర్గ వ్యాప్తంగా అడవి జంతువులు దాడి చేస్తున్నట్లు ఈ దాడి నుండి అటవీ అధికారులు రైతులను కాపాడాలని

రైల్వే కోడూరు నియోజకవర్గం వ్యాప్తంగా అడవి జంతువులు -రైతులపై దాడులు

పట్టించుకోని అటవీ అధికారులు ఇకనైనా నూతన తిరుపతి జిల్లా అధికారులు ప్రత్యేకంగా పరిశీలించి రైతులపై జరుగుతున్న అడవి జంతువుల దాడులను అరికట్టాలని నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు తెలుపుతున్నారు.

# మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు నారా లోకేష్ కృషి: దొండపాటి విజయ్ కుమార్

**మైలవరం ఫిబ్రవరి 12:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి. అశోక్)**

రాష్ట్రంలో విద్యార్థుల్లో మెరుగైన విద్యా ప్రమాణాలు నెలకొల్పేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కృషి చేస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లైవ్ స్టాక్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ దొండపాటి విజయ్ కుమార్ అన్నారు. గురువారం మైలవరం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దొండపాటి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బందులు జరగకుండా చదువుకోవడానికి వీలు ఉండాలని పెండింగ్లో ఉన్న రియంబర్స్మెంట్లు 1200 కోట్ల రూపాయలు విడుదల చేసినందుకు విద్యార్థులు తరఫునవిద్యార్థులుతల్లిదండ్రులతరఫునధన్యవాదాలు తెలియజేశారు.

జగన్ ఫీజు రియంబర్స్మెంట్ పై మూర్ఖపు నిర్ణయం వల్ల ఎంతోమంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, అప్పుల పాలయ్యారని, ఎంతోమంది విద్యార్థులు చదువులు ఆపేశారని ఆవేదన వ్యక్తం చేశారు . గతంలో తన స్వార్థానికి త్రైమాసకం అని ఒక నెపం పెట్టి విద్యార్థులు తల్లిదండ్రులు అకౌంట్లో ఫీజు రియంబర్స్మెంట్ వేస్తానని దొంగ కబుర్లు చెప్పి మాయమాటలు చెప్పి విద్యార్థులు నమ్మించి మోసం చేసిన ఘనుడు జగన్ అని తెలిపారు. నారా లోకేష్ యువగలం పాదయాత్రలో భాగంగా ఇచ్చిన హామీ ప్రకారం రియంబర్స్మెంట్లు పాత విధానంలోనే అందిస్తున్నారని అన్నారు. విద్యార్థులకు కాలేజీ యాజమాన్యాలకు ఫీజు లావాదేవీలు లేకుండా నేరుగా కాలేజ్ అకౌంట్లోనే డబ్బులు వేసి విద్యార్థులు మానసిక స్థితిని మెరుగుపరిచారని అన్నారు.



కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 1800 కోట్ల రూపాయలు రియంబర్స్మెంట్లు విడుదల చేయడం జరిగిందని అన్నారు.

# అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

## తాసిల్దార్ క్రాంతి కుమార్ కి వినతిపత్రమునందించిన అంగన్వాడి యూనియన్స్





**లక్కిరెడ్డిపల్లి: జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

రాష్ట్రంలోనిఅంగన్వాడివర్కర్లనుప్రభుత్వఉద్యోగులుగా గుర్తించాలని రాష్ట్ర అంగన్వాడి వర్కర్స్ మరియు హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో లక్కిరెడ్డిపల్లి లోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. అనంతరం తహసిల్దార్ క్రాంతి కుమార్ కి అంగన్వాడీ ల పై డిమాండ్లతోకూడినవినతిపత్రాన్నివారు అందించారు. ఈ సందర్భంగా యూనియన్ లీడర్ జాల సుకుమారి మాట్లాడుతూ కార్మికులను బానిసలుగా చేసి 4 లేబర్ కోడులను రద్దు చేయాలనీ, ప్రభుత్వ రంగసంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అంగన్వాడీలకు 26 వేలు వేతనం చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. పదవి విరమణ పొందిన వారికి కనీస పెన్షన్ 9000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు కనీస సౌకర్యాలు కల్పించాలని వినతి పత్రంలో సూచించారు.

ధర్నాలో యూనియన్ లీడర్స్ సుకుమారి, శారద, మనీ,అనిషా,శ్రీవాణి, భాగ్యలక్ష్మి అంగన్వాడి టీచర్లు అంగనవాడి సహాయకురాళ్ళు కార్మిక సంఘాలు పాల్గొన్నారు

# ఎన్టీఆర్ జిల్లా నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపిన రాష్ట్ర ఐడిసి డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని మరియు మైలవరం నియోజకవర్గ తెదేపా నాయకులు

**మైలవరం ఫిబ్రవరి 12:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి : (జి.అశోక్)**

విజయవాడ లోని కళ్యాణ మండపంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షురాలిగా ఇటీవల నియమితులైన గద్దె అనురాధ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన చెన్నుబోయిన చిట్టిబాబు మరియు కార్యవర్గ ప్రమాణ స్వీకారం అంగరంగ వైభవంగా జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరాప్రియదర్శినిపాల్గొనిమైలవరంనియోజకవర్గానికి సంబంధించి జిల్లా కమిటీ లో ప్రధాన కార్యదర్శి గా, ఉపాధ్యక్షురాలు గా, కార్యనిర్వాహక కార్యదర్శి గా, కార్యదర్శి గా నియమితులై నిన్న ప్రమాణ స్వీకారం చేసిన చెన్నుబోయిన చిట్టిబాబు , ధరణికోట విజయలక్ష్మి , అఫ్సర్ , పజ్జూరు రవి కుమార్(వెంకయ్య)శాలువాతోసత్కరించిపుష్పగుచ్చం



ఇచ్చి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ తెలుగు రైతు ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్, ఎన్టీఆర్ జిల్లాఐటిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి నక్కనబోయిన దుర్గా జగదీష్, జి.కొండూరు యూనిట్ కన్వీనర్ బెజవాడ గణపతి, పినపాక గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు గాలి శ్రీనివాసరావు, కలేకూరి రవి కుమార్ మరియు



తదితరులు పాల్గొన్నారు




# పెండ్లి కొడుకైన పరమశివుడు





**జనసముద్రం న్యూస్ ,ఫిబ్రవరి 12**
**ఏలూరు జిల్లా , ద్వారకాతిరుమల.**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకాతిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఉపాలయమైన క్షేత్రపాలకునిగా విరాజిల్లుతున్న శ్రీ భ్రమరాంబ మల్లేశ్వర స్వామివారు గురువారం ఉదయం పెండ్లి కుమారుడయ్యారు.

శైవ ఆగమయుక్తంగా పాంచాహ్నిక దీక్షతో వేద మంత్రోచరణలు, మంగళ వాయిద్యాల నడుమ శ్రీ గంగా, పార్వతీ అమ్మవార్లు పెండ్లి కుమార్తెలయ్యారు. ముందుగా ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వేదికపై స్వామి, అమ్మవార్ల ఉత్సవ మూర్తులను ఉంచి, విశేష పుష్పలంకారాలు చేశారు. అనంతరం మేళ తాళాలు,మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్ఛనుల నడుమ పండితులు పరమశివుడుని పెండ్లి కుమారుడు గాను అమ్మవార్లను పెండ్లి కుమార్తెలను చేశారు. వేదికలో పాల్గొన్న ఆలయ ఏ ఈ ఓ రమణ రాజు , సూపర్నెంట్ కే వి. దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. అధిక సంఖ్యలోభక్తులుస్వామివారిని దర్శించి ,తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

# మొక్కజొన్న పంటలను పరిశీలించిన శాస్త్రవేత్తలు

**జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల**
**రిపోర్టర్ ఈ.మనోహర్, ఫిబ్రవరి 12,**

ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, చొప్ప రామన్న గూడెం గ్రామంలో మొక్కజొన్న పంటలను శాస్త్రవేత్తల బృందం గురువారం పరిశీలించింది. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం గుంటూరు నుంచి శాస్త్రవేత్తలు డాక్టర్ ఏ ఫణి కుమార్ ఎన్ నాగబాబు పరిశీలించారు. మొక్కజొన్న పంట సాకీయ దశ నుండి గింజ పాలు పోసుకునే దశలో ఉన్నాయి అని ఈ సమయంలో కలుపు నివారణకు టాప్రోమైసాన్ 30 మిల్లీలీటర్లు లేదా టింబోట్రియన్ 115 మిల్లీమీటర్లు పంటపై పిచ్చిగారి చేయాలి అన్నారు.

విత్తన పంటగా వేసుకున్న మొక్కజొన్న పంటలు కలుపు నివారణకు మాత్రం ఆయా కంపెనీల అధికారులు సంప్రదించితగుమోతాదులో పిచికారి చేసుకోవాలన్నారు.



ఇటీవల కొన్ని కంపెనీలు ఇచ్చిన పెస్టిసైడ్స్ వల్ల పంటలు ఎండిపోతున్నాయన్న రైతుల ఆరోపణలపై రైతులు వాడినటువంటి మందులను పరీక్షల నిమిత్తం ల్యాబ్స్ కి పంపించినట్లు కెవియెన్ పోసా రావు తెలిపారు. వ్యవసాయ విస్తరణ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# కొమరోలులో ప్రజలకు పోలీసుల సూచనలు




**కొమరోలు, ఫిబ్రవరి 12 (జనసముద్రం న్యూస్)**

మార్కాపురం జిల్లా కొమరోలులో శాంతిభద్రతలు కాపాడేందుకు పోలీసులు సిద్ధమయ్యారు. గురువారం ఎస్ఐ నాగరాజు మైకుల ద్వారా ప్రజలకు సూచనలు ఇచ్చారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకూడదని, ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని చెప్పారు. అలాగే సైబర్ మోసాల బారిన పడకుండా జాగ్రత్తగా ఉండాలని కోరారు. అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

# సీతానగరం మండలంలో సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణీ

**తూర్పుగోదావరి/ సీతానగరం /ఫిబ్రవరి 12 / జనసముద్రం న్యూస్ :**

ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ సిఫార్సుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను గురువారం లబ్ధిదారులకు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో-ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి అందజేశారు. మండలంలోని పురుషోత్తపట్నం, వంగలపూడి, సీతానగరం, చిన్నకొండేపూడి, నాగంపల్లి, నల్గొండ గ్రామాల్లో పర్యటించి లబ్ధిదారులకు నేరుగా చెక్కులను అందజేశారు.



ఈ కార్యక్రమంలో సీతానగరం పిఎసిఎస్ చైర్మన్ మట్ట వెంకటేశ్వరరావు, పెంటపాటి శివన్నారాయణ, జనసైనికులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడికి మాతృవియోగం




**తూర్పుగోదావరి / సీతానగరం / ఫిబ్రవరి 12 / జనసముద్రం న్యూస్ :**

మండల రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు వాకపల్లి సూరిబాబు తల్లి నారాయణమ్మ (85) అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న జనసేన పార్టీ 'నా సేనా కోసం నా వంతు' కోఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి, సూరిబాబును పరామర్శించి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా డీలర్ల ప్రెసిడెంట్ బుంగ రాజు, కోరుకొండ డీలర్ల సెక్రటరీ తనకాల వెంకటరమణ, మండల డీలర్ల సెక్రటరీ ముప్పిడి చంద్రశేఖర్ మరియు పలువురు రాజకీయ నాయకులు, డీలర్లు నారాయణమ్మ చిత్రపటాన్ని సూరిబాబుకు అందజేసి తమ ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

# కాటవరంలో గోడాడ గోసాయి మఠం భూముల బహిరంగ వేలం



**తూర్పుగోదావరి/ సీతానగరం /**
**ఫిబ్రవరి 12 / జనసముద్రం న్యూస్ :**

రాజమహేంద్రవరం గోడాడ గోసాయి మఠానికి చెందిన భూములకు గురువారం కాటవరం గ్రామంలో బహిరంగ వేలం నిర్వహించారు. మఠం ఈవో శ్రీకృష్ణ దేవి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గండి పోచమ్మ ఈవో లక్ష్మీ కుమార్, మార్కండేశ్వర స్వామి దేవస్థానం ఈవో రాజబాబు, సీతానగరం మండలం ఈవో పాటి సత్యనారాయణ పర్యవేక్షకులుగా వ్యవహరించారు. మఠానికి సంబంధించిన భూమి 51.068.5 సెంట్లు, 16 బిట్లుగా విభజన చేసి వేలం నిర్వహించగా గతంలో రూ 4,80,900 వేలంపాట వెళ్ళగా, అంటే ఎకరానికి సుమారు రూ 9500 చొప్పున మఠానికి ఆదాయం రాగా, ప్రస్తుతం నిర్వహించిన వేలంలో ఎకరాకు సుమారు 14 వేల రూపాయలు చొప్పున మొత్తం 8లక్షల 13 వేల రూపాయలు మఠానికి ఆదాయం రావడం జరిగిందని ఈవో దేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram


# మూడవ జోన్ ఆయకట్టుకు సాగర్ జలాలు విడుదల చేయాలి.

## -అసెంబ్లీలో మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్.

**మైలవరం ఫిబ్రవరి 12:**
**జనసముద్రం న్యూస్ ప్రతినిధి: (జి అశోక్)**

నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూడో జోన్ పరిధిలోని ఆయకట్టుకు తక్షణమే సాగర్ జలాలు విడుదల చేయాలని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణ ప్రసాద్ కోరారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో గురువారం ఉదయం జీరో అవర్లో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ సాగునీరు లేక మైలవరం నియోజవర్గ రైతులుపడుతున్నఅవస్థలనుఅసెంబ్లీలోప్రస్తావించారు. సాగునీటి సమస్యలను జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు.



ఎన్.ఎస్.పి మూడవ జోన్ కు 14 టీ.ఎం.సీల నీరు కేటాయించగా ఇప్పటివరకు కేవలం 1.6 టీ.ఎం.సీల నీరు మాత్రమే విడుదల చేశారన్నారు. మూడవ జోన్ పరిధిలో సాగుచేస్తున్న మొక్కజొన్న, తదితర ఆరుతడి పంటలకు నీరు అత్యవసరం అన్నారు.

సాగునీటి విడుదల కోసం కిందిస్థాయి అధికారులు తెలంగాణా అధికారులతో మాట్లాడితే స్పందించడం లేదన్నారు. వారికి అవసరం లేనప్పుడు మాత్రమే నీటిని దిగువకు విడుదల చేస్తామని చెబుతున్నారని, మన రాష్ట్రానికి అవసరం అయినప్పుడు సాగునీటిని విడుదల చేయడం లేదన్నారు.

ఈ యేడాది సమృద్ధిగా వర్షాలు కురిసి, రిజర్వాయర్లు అన్నింటిలో నీళ్లు ఉండి కూడా సకాలంలో సాగునీటిని సరఫరా చేయకపోతే అది మన వైఫల్యమేనన్నారు. రైతులు వేసిన పంటలు కాపాడుకోవాలంటే వరుసగా 10 రోజుల పాటు నిరంతరాయంగా నీళ్లు ఎన్.ఎస్.పి మూడవ జోన్ కు విడుదల చేయాలని అన్నారు.

ఈ విషయంలో గౌరవ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడుతెలంగాణమంత్రిపాటు,ఉన్నతాధికారులతో మాట్లాడి సాగునీటిని విడుదల చేయించాలని ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ కోరారు.

# కార్మికులకు కనీస వేతనం 26,000 ల రూపాయలు చెల్లించాలి

- "టి యు సి ఐ" జిల్లా నాయకులు పూనెం రవికుమార్
- నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలి
- ఏఐ యు కె ఎస్ నాయకులు ఈక బిక్షం
- బిజెపి విధానాలతో దేశానికి ప్రమాదం
- ఎండి హైమద్

**గంగారం మండలం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

గంగారం మండలం : దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నిరసిస్తూ కార్మికులు, రైతాంగం, వ్యవసాయ కూలీలు, ఉపాధ్యాయ సంఘాలు, కార్మిక సంఘాలు,ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు (టి యు సి ఐ), సిపిఐఎంఎల్ మాస్ లైన్ (ప్రజా పంథా ), అఖిలభారత ఐక్య రైతు సంఘం సిఐటియు సంఘాల ఆధ్వర్యంలో స్థానిక గంగారం మండలం కేంద్రంలో ర్యాలీ నిర్వహించి గంగారం సెంటర్లో నిరసన కార్యక్రమం తెలియజేశారు,

ఈ కార్యక్రమంలో అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు ఈక బిక్షం మాట్లాడుతూ నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, అమెరికాతో వాణిజ్య ఒప్పందాన్ని విరమించుకోవాలని ,నూతన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలని ,నూతన





విద్యుత్తు సవరణ బిల్లును రద్దు చేయాలని, వికసిత్ భారత్ శిక్ష అధిష్టాన్ బిల్లును రద్దు చేయాలని, ప్రతి రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. 29 కార్మిక చట్టాల స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చి కార్మికులను కార్పోరేట్ కంపెనీలకు కూలీలుగా మార్చే కుట్ల చేస్తుందన్నారు.

అదేవిధంగా ఎండి హైమద్ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమెరికాకు లొంగిపోయి ఏకపక్షంగా అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందం చేసుకున్నదని వాణిజ్య ఒప్పంద ప్రకారం అమెరికా నుండి వ్యవసాయ ఉత్పత్తులు మన దేశంలో మార్కెట్ చేసుకోవడానికి దిగుమతి సుఖాన్ని మన దేశం పూర్తిగా ఎత్తివేసిందని అమెరికాలో వ్యవసాయ రంగానికి 50 శాతం సబ్సిడీ ఇస్తుంటే మనదేశంలో వ్యవసాయ రంగానికి మన కేంద్ర ప్రభుత్వం 3 శాతమే ఇస్తున్నదని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో గిరిగాని రవి అధ్యక్షులు, గుంట నరసయ్య గంగారం మండల నాయకులు, ధనసరి అనిల్, వజ్జరాగవులు, అంగన్వాడి అధ్యక్షులు ముడిగా పద్మ, అంగన్వాడి ఆయాలు ,సి ఆర్ టి ఉపాధ్యాయులు, సిపిఐఎంఎల్ మాస్ లైన్ మండల నాయకులు కుర్సం రంగన్న, మరియు అఖిల భారత ఐక్య రైతు సంఘం నాయకులు జోగ రామన్న ,పి వై ఎల్ జిల్లా కురసం సురేష్, చింత రఘు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గంగమ్మ జాతర సందర్భంగా అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించనున్న లక్ష్మీ ప్రసాద్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 12**

అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామం వెలిసిన శ్రీ గంగమ్మ జాతర ఈనెల 17.18.19 తేదీల యందు అత్యంత వైభవముగా జరుపుకొనుటగాను నేడు అనగా 13 .2. 2026 వ తేదీన ఉదయము 11 గంటలకు శ్రీ అనంతపురం గంగమ్మ దేవస్థానం నందు . మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి అధ్యక్షాన అన్ని శాఖ అధికారులతో సమీక్ష సమావేశము ఏర్పాటు చేయడమైనది

ఈ సమావేశమునకు రెవెన్యూ, పోలీసు, ఎలక్ట్రిసిటీ, శానిటేషన్,హెల్త్, ఎక్సైజ్. ఆర్డబ్ల్యూఎస్ ఆర్ అండ్ బి,పంచాయతీ, మీడియా మిత్రులు గ్రామ పెద్దలు. ప్రజా ప్రతినిధులు ప్రతినిధులు హాజరైహాజరై శ్రీ అమ్మవారి జాతర మహోత్సవ కార్యక్రమమును జయప్రదం చేయవలెనని గంగమ్మ దేవాలయ కార్య నిర్వహణ అధికారి కే శ్రీనివాసులు తెలిపారు

# కారంపూడి వద్ద ప్రమాదంలో ఉన్న ప్రధాన రహదారి

- భయాందోళనలో ప్రజలు
- పట్టించుకోని సంబంధిత అధికారులు


**జనసముద్రంన్యూస్, కారంపూడి, ఫిబ్రవరి 12:**

పల్నాడు జిల్లా కారంపూడి పట్టణంలోని ఎన్టీఆర్ బొమ్మ సెంటర్లో ప్రధాన రహదారైన కారంపూడి నుంచి దాచేపల్లి వెళ్ళే రోడ్డు మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. ఇక్కడ నాలుగు పక్కల రాకపోకలు జరుగుతాయి. ఆర్ అండ్ బి రోడ్డు దెబ్బతిన్న పరిస్థితి కూడా ఉంది. లారీలు, బస్సులు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు ఎక్కువ జరగటంతో ప్రమాదం జరిగే సూచనలు ఉన్నాయని. ఆర్ అండ్ బి రోడ్డు పోశారు కానీ మట్టి పోయలేదు మట్టి



పోయకపోవడంతో భారీ వాహనాలు ఎప్పుడు కింద పడతాయో ప్రమాదం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి.దీనిపైఅధికారులు త్వరగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# పల్నాడు జిల్లా లో ఇంటర్ పరీక్షలకు 49 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు : లీలావతి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, ఫిబ్రవరి 12:**

పల్నాడు జిల్లాలో ఇంటర్ పరీక్షల నిర్వహణ కోసం 49 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు జిల్లా ఇంటర్మీడియట్ అధికారి లీలావతి తెలిపారు. పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు అన్ని కేంద్రాల్లో విస్తృత ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చెప్పారు. మొత్తం 814 మంది ఇన్విజిలేటర్లను నియమించి పర్యవేక్షణ కట్టుదిట్టం చేసినట్లు వెల్లడించారు. విద్యార్థులు పరీక్షలు రాయడానికి అవసరమైన సదుపాయాలు కల్పించినట్లు పేర్కొన్నారు.







Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram